


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

వైఎస్ఆర్ కడప

శనివారం 31 మే 2025

పేజీలు - 09




## కడప టీడీపీలో..

# నయా జోష్!

### అధినేత చంద్రబాబు అభినందనలు.. ప్రశంసలు

- కడప మహానాడు అద్భుతంగా జరిగింది
- జిల్లా నాయకత్వమంతా సమిష్టిగా ఏకతాటిపై పని చేసింది..
- ఆరు శాసనాలతో కడప మాహానాడుకు ప్రత్యేక స్థానం
- నేతలకు వసతి, బస ఏర్పాట్లలోను తలెత్తని ఇబ్బందులు
- పసందైన భోజన ఏర్పాట్లపై ప్రశంసలు
- ఊహించని విధంగా బహిరంగసభ సక్సెస్.. లక్షలాదిగా తరలివచ్చిన శ్రేణులు

కడప బ్యూరో - మేజర్‌న్యూస్

43 ఏళ్ళ తెలుగుదేశం పార్టీ చరిత్రలో తొలిసారిగా కడపలో నిర్వహించిన మహానాడు సూపర్ సక్సెస్ అయింది. టీడీపీ నేతల అంచనాలకు మించి విజయవంతం అయింది. అధినేత చంద్రబాబు నుంచి ప్రసంశంలతో జిల్లా నేతలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. వారి అనందానికి అవదులు లేవు. వారిలో నూతనోత్సాహం తొణికిసలాడుతోంది. కడప మహానాడు అద్భుతంగా జరిగిందని.. జిల్లా నాయకత్వమంతా కలిసి పనిచేసి విజయవంతం చేశారని.. సక్సెస్ చేసిన నేతలకు అభినందనలు... కార్యకర్తలకు హ్యాట్సాఫ్ తెలిపారు సీఎం చంద్రబాబునాయుడు. నాయకత్వం సమిష్టిగా పనిచేస్తే ఏ కార్యక్రమమైనా సజావుగా జరుగుతుందని కడప మహానాడుతో నిరూపితమైందని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. పార్టీ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారాలోకేష్ ప్రవేశపెట్టిన ఆరు శాసనాలతో కడప మాహానాడు ఆ పార్టీ చరిత్రలో కొత్త అధ్యాయానికి తెరలేపిందని చెప్పాలి.

వార్త 2పేజీలో



'నా తెలుగు కుంటుంబం'లోని ఆరు శాసనాల కాన్సెప్ట్‌ను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలి.. ”

- సీఎం చంద్రబాబు

# మహానాడు సక్సెస్..

### ఇక..ప్రజలతో మమేకమవ్వండి..

### నేతలకు చంద్రబాబు దిశానిర్దేశం

కడప బ్యూరో - మేజర్‌న్యూస్

మహానాడులో ప్రవేశపెట్టిన 'నా తెలుగు కుంటుంబం'లోని ఆరు శాసనాల కాన్సెప్ట్‌ను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని సీఎం చంద్రబాబు సూచించారు. కూటమి ప్రభుత్వంపై ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని నిజం మిగతా 2పేజీలో



2లో

# కడపపై అపోహాలు తొలిగాయి

### మహానాడు విజయవంతం సీఎం చంద్రబాబు నాయకత్వంపై విశ్వాసానికి నిదర్శనం

### టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా, మంత్రులు సవిత, మండిపల్లి, రెడ్డెప్పగారి శ్రీనివాసరెడ్డి

## కార్యకర్తల కృషితోనే

# మహానాడు విజయం

### మహానాడు నిర్వహణపై ముఖ్యమంత్రి చంద్రబాబు సంతృప్తి

### రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి



కమలాపురం, మేజర్‌న్యూస్ :

పబ్బాపురంలో ముగిసిన మూడు రోజుల మహానాడు కార్యక్రమం ఘనవిజయంగా నిర్వహించబడిందని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి అన్నారు, శుక్రవారం స్థానిక టిడిపి కార్యాలయంలో విలేకరుల సమావేశంలో పుత్తా మాట్లాడుతూ తెలుగు దేశం పార్టీ ..మిగతా 3పేజీలో

## విద్యా రంగానికి ఎన్నో సంస్కరణలు

# తెచ్చిన ఘనత జగన్‌దే

### వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి శ్యామలా



వేంపల్లె, మేజర్‌న్యూస్: గత వైసిపి ప్రభుత్వ పాలనలో విద్యా రంగానికి ఎన్నో సంస్కరణలు తెచ్చిన ఘనత వైఎస్ జగన్ మోహన్ రెడ్డికే దక్కుతుందని వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి శ్యామలా రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం వేంపల్లెలో అసంపూర్తిగా నిలిచి పోయిన ప్రభుత్వ డిగ్రీ కళాశాలను, గుంతలు పడ్డ కడప - పులివెందుల ప్రధాన రహదారిని జడ్పీటీసీ ..మిగతా 4పేజీలో

## యోగాంధ్ర పక్కాగా

# నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి





వార్త 4పేజీలో

## మహానాడు సూపర్ సక్సెస్

(మొదటి పేజీ తరువాయి)

చేస్తున్నామన్నారు. టీడీపీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, ముఖ్యనేతలు, గ్రామ స్థాయి నాయకులతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శుక్రవారం టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. కడప మహానాడు అద్భుతంగా జరిగిందని.. జిల్లా నాయకత్వమంతా కలిసి పనిచేసి విజయవంతం చేశారన్నారు. సక్సెస్ చేసిన నేతలకు అభినందనలు. కార్యకర్తలకు హ్యాట్సాఫ్ తెలిపారు సీఎం. నాయకత్వం సమిష్టిగా పనిచేస్తే ఏ కార్యక్రమమైనా సజావుగా జరుగుతుందని కడప మహానాడుతో నిరూపితమైందన్నారు. మంత్రులంతా కార్యకర్తల్లా పనిచేసి స్ఫూర్తినిచ్చారని కొనియాడారు. మహానాడుకు ప్రజలు, కార్యకర్తలు స్వచ్ఛందంగా రావడం సంతోషాన్నిచ్చింది. మహానాడులో ప్రవేశపెట్టిన 'నా తెలుగు కుటుంబం'లోని ఆరు శాసనాల కాన్సెప్ట్‌ను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. కూటమి ప్రభుత్వంపై ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని నిజం చేస్తున్నామన్నారు. ఏడాదిలో కూటమి ప్రభుత్వం చేపట్టిన పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు, పాలనా నిర్ణయాలపై ప్రజల్లో సానుకూలత ఉందని తెలిపారు. ప్రజలకు ఏడాది పాలనలో ఏం చేశామో... రాబోయే రోజుల్లో ఏం చేస్తామో మహానాడు ద్వారా వివరించామన్నారు. ప్రజలతో నాయకులు మరింత మమేకమవ్వడం ద్వారా ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాలపై నిరంతరం చర్చించేలా చూడాలని సూచనలు చేశారు. తాను ప్రతి నెలా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొనడానికి కారణం కూడా అదే అని చెప్పుకొచ్చారు. ఎమ్మెల్యేలు కూడా విధిగా పేదల సేవలో కార్యక్రమంలో పాల్గొనాలని ఆదేశించారు. జూన్ నెలలోనే తల్లికి వందనం, అన్నదాత పథకాలు ప్రారంభిస్తామని... ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించబోతున్నామని తెలిపారు. ప్రతి ఒక్కరికీ సంక్షేమం అందేలా సంక్షేమ కేలండర్‌ను త్వరలోనే ప్రకటిస్తామని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెల్లడించారు.

### విగ్రహ ప్రతిష్టలో పాల్గొన్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ



పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్: పోరుమామిళ్ల మండలం రౌతుపల్లె గ్రామంలో శ్రీ కోదండ రామ స్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో శుక్రవారం ఎమ్మెల్సీ డిసి గోవింద్ రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధలు పాల్గొన్నారు. అనంతరం అర్చకులచే ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆలయ కమిటీ వారు ఎమ్మెల్సీ మరియు ఎమ్మెల్యే లను పూలమాల శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు వెంగల్ రెడ్డి, కృష్ణారెడ్డి, వీరభద్రుడు, జిల్లా విద్యార్థి విభాగం ఉపాధ్యక్షులు సాయి నారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీలో నయాజోష్!

కడప బ్యూరో - మేజర్‌న్యూస్: మహానాడు అనేది తెలుగుదేశం పార్టీకి ఎంతో ప్రత్యేకం. మే 27,28,29 తేదీలలో మూడు రోజుల పాటు జరిగే ఈ పసుపు పండగకు ఈసారి కడపను వేదికగా చేసుకున్నారు. మాజీ సీఎం, వైసీపీ అధినేత వైయస్ జగన్ ఈ జిల్లాకు చెందిన వారు కావడంతో కడప మహానాడును భారీ స్థాయిలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని నిర్ణయించారు. తద్వారా కడప జిల్లాలో గత ఎన్నికల ఫలితాల జోష్‌ను కొనసాగించేందుకు మహానాడు ఎంతో ఉపయోగపడుతుందని ఆపార్టీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్ భావించారు. దీంతో స్థలసేకరణ మొదలైంది. ఈ సమయంలోనే జిల్లా టీడీపీ నేతల మధ్య లుకలుకలు మొదలయ్యాయి. కానీ అధినేత చంద్రబాబు ఆదేశాలతో జిల్లా నేతలు సర్దుకున్నారు. కడప సమీపంలోని కమలాపురం నియోజక వర్గం పుబ్బాపురం సమీపంలోని స్థలాన్ని ఎంపిక చేశారు. 135 ఎకరాలు మహానాడు ప్రతినిధుల సమావేశ ప్రాంగణానికి, సమీపంలోని మరో 145 ఎకరాలు చివరి రోజు బహిరంగసభకు, 3వేల ఎకరాల వరకు వాహనాల పార్కింగ్‌కు ఎంపిక చేశారు. ఈ స్థల ఎంపికలో, భూమి చదును చేయడంలో కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి కీలకంగా వ్యవహరించారు. అనంతరం పనులు ప్రారంభించే సమయానికి జిల్లా నేతల మధ్య నెలకొన్న ఆధిపత్యపోరు సర్దుకుంది. అధిష్టానం కూడా మహానాడు పనుల పర్యవేక్షణ, నిర్వహణకు 19 ప్రత్యేక కమిటీలను నియమించింది. పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్‌తో పాటు జిల్లా ఇంఛార్జి మంత్రి సవిత తదితర రాష్ట్ర మంత్రులు కడపలో పర్యటించి మహానాడు పనుల్లో వేగం పెంచారు. జిల్లా నేతలందరూ ఏకతాటిపైకి వచ్చారు. ఆ పార్టీ పోలిట్‌బ్యూరో సభ్యులు, జిల్లా అధ్యక్షులు రెడ్డెప్పగారి శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే పుత్తా చైతన్యరెడ్డి సారధ్యంలో పనులు సకాలంలో పూర్తయ్యాయి. వీరిద్దరు దగ్గరుండి పనులు పర్యవేక్షించారు. ప్రతినిధుల సభ ఏర్పాట్లు మొదలు చివరి రోజు బహిరంగ సభ ఏర్పాట్ల వరకు ప్రతివిషయంలో ఇరువురు ప్రత్యేక చొరవ తీసుకున్నారు. కడప ఎమ్మెల్యే మాధవిరెడ్డి సైతం పనులను పర్యవేక్షిస్తూ పలు సూచనలు చేశారు. ప్రతినిధుల సభకు 23,500 మంది హాజరవుతారని అధిష్టానం భావించగా 25 వేల మందికిపైగానే ప్రతినిధులు హాజరైనట్లు తెలుస్తోంది. ప్రతినిధుల సభాఏర్పాట్లు ఒక ఎత్తయితే వచ్చిన వారికి బస, ఏర్పాట్లు చేయడమనేదే కీలకం. దీన్ని దృష్టిలో ఉంచుకుని జిల్లాలోని అన్ని ప్రాంతాల్లోని లాడ్జీలు, గెస్ట్‌హౌస్‌లు, రెస్ట్‌హౌస్‌లతో పాటు హాస్టళ్లు వంటివన్నీ ముందే రిజర్వు చేశారు. కడపతో తిరుపతి, రాయచోటి, తాడిపత్రి, ఆళ్లగడ్డ వంటి ప్రాంతాల వరకు లాడ్జీలను స్వాధీనం చేసుకోవడంతో మహానాడుకు వచ్చిన ప్రతినిధులకు బస సౌకర్యాలు చేయగలిగారు. ఏఒక్క పెద్ద నాయకుడు కూడా బస లేక ఇబ్బంది పడ్డ సందర్భాలు కనిపించలేదు. చక్కగా అందరికి వసతి అవకాశం లభించింది. ఇక ప్రతినిధులకు భోజన వసతి సౌకర్యాలు కూడా బాగా కుదురుకున్నాయి. 8 రకాల టిఫిన్లతో పాటు 22 రకాల వంటకాలతో భోజన వసతి కల్పించారు. ఇక మంచినీరు, మజ్జిగా, స్వీట్లకు కొదవలేకుండా ఏర్పాటు చేశారు. భోజన ఏర్పాట్లపై ప్రశంసలే తప్ప.. విమర్శలు లేవు. దీంతో జిల్లా నేతలు ఊపిరిపీల్చుకున్నారు. ఇక భద్రతా ఏర్పాట్లలో కూడా ఎటువంటి సమస్యలు తలెత్తలేదు. పోలీస్ శాఖ ఉన్నతాధికారులు కడపలోనే బస చేసి భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించారు. జిల్లా ఎస్పీ ఈజీ అశోక్‌కుమార్‌తో పాటు అన్నమయ్య, తిరుపతి, సత్యసాయి, నంద్యాల వంటి జిల్లా ఎస్పీలు రక్షణలో పాలుపంచుకున్నారు. మూడురోజుల పాటు ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్‌తో పాటు పలువురు రాష్ట్ర మంత్రులు, పార్టీ కీలక నేతలు మహానాడు ప్రాంగణ సమీపంలోనే బస చేసినప్పటికీ ఏ చిన్న ఘటన కూడా చోటు చేసుకోలేదు. పోలీస్ శాఖ తీసుకున్న చర్యలు నిజంగా అభినందనీయం.

**తీవ్రమైన ట్రాఫిక్ సమస్య..**

అయితే కొంత ట్రాఫిక్ సమస్య తలెత్తింది. మహానాడుకు ముందు రాత్రి వర్షం కురవడంతో వాహనదారులు తమ వాహనాలను పార్కింగ్‌కు కేటాయించిన స్థలాల్లో పార్కింగ్ చేసేందుకు ఇష్టపడలేదు. దీంతో ప్రధాన రహదారులపైనే వాహనాలు నిలిపేశారు. ఫలితంగా కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. కేంద్ర మంత్రి పెమ్మసాని వంటి నేతలు సైతం ట్రాఫిక్ సమస్యతో కాలి నడకతో మహానాడు ప్రాంగణానికి చేరుకున్నారు. ట్రాఫిక్ సమస్య మాత్రం కీలకంగా మారింది. చివరి రోజు పార్టీ శ్రేణులు సైతం ట్రాఫిక్ సమస్య కారణంగా బహిరంగ సభకు చేరుకోలేక వెనుతిరగాల్సిన పరిస్థితి ఏర్పాడింది. దూర ప్రాంతాల నుంచి వచ్చిన కార్యకర్తలు బహిరంగ సభ వరకు కూడా వెళ్ళలేకపోవడంతో కాసింత అసంతృప్తి వ్యక్తం చేశారు. చాలా మంది వారి వాహనాలపైనే నిలబడి ప్రసంగాలు వింటూ కనిపించారు. కడప నియోజక వర్గం నుంచి వచ్చిన చాలా మంది మహిళలు కాలినడకన బహిరంగ సభకు చేరుకోలేక చాలా మంది వెనుతిరిగి వెళ్ళినట్లు తెలుస్తోంది.

**భారీగా తరలివచ్చిన పార్టీ శ్రేణులు..**

మహానాడు చివరి రోజు బహిరంగ సభకు భారీ స్థాయిలో పార్టీ శ్రేణులు తరలివచ్చారు. జిలాలోని కమలాపురం, కడప, మైదుకూరు, ప్రొద్దుటూరు, బద్వేల్, పులివెందుల, జమ్మలమడుగు నియోజక వర్గాల నుంచి పెద్దఎత్తున జనసమీకరణ జరిగింది. అదేవిధంగా అన్నమయ్య జిల్లా రాయచోటి, రాజంపేట, రైల్వేకోడూరు, అనంతపురం జిల్లాలోని తాడిపత్రి, కదిరి, నంద్యాల జిల్లాలోని ఆళ్లగడ్డ, నంద్యాల తదితర నియోజక వర్గాల నుంచి పార్టీ శ్రేణులు భారీగా హాజరయ్యారు. సభా ప్రాంగణమే కాకుండా కడప మొత్తం నిండిపోయిందని, ఎక్కడ చూసినా పసుపు సైన్యమే కనిపించిందని టీడీపీ నేతలు చెబుతున్నారు. 4 లక్షల మందికిపైగానే జనం సభకు హాజరు కావడంతో సీఎం చంద్రబాబు, మంత్రి నారాలోకేష్‌లు సైతం ఆనందం వ్యక్తం చేశారు. గతంలో ఎన్నడూ ఇటువంటి మహానాడు జరగలేదని చంద్రబాబు బహిరంగసభలో స్పష్టం చేశారు. కడప మహానాడు పనులను బాధ్యతగా స్వీకరించి పని చేసిన పోలిట్‌బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి, కమలాపురం ఎమ్మెల్యే పుత్తా చైతన్యరెడ్డిలను వేదికాముఖంగా అభినందించారు. దీంతో శ్రీనివాసరెడ్డి భావోద్వేగానికి గురై కంటతడిపెట్టారు. జిల్లా నేతందరూ ఏకతాటిపై సమిష్టిగా పని చేయడంతోనే మహానాడు ఇంత భారీ స్థాయిలో విజయవంతం అయిందని అధినేత భావిస్తున్నారు. ఇతర ప్రాంతాల నేతలు జిల్లా నేతలను ఆదర్శంగా తీసుకోవాలని ఆయన శుక్రవారం జరిగిన టెలికాన్ఫరెన్స్‌లో చెప్పడంతో జిల్లా నేతల్లో నూతనోత్సాహం కనిపిస్తోంది. ఏదిఏమైనప్పటికీ మహానాడు జిల్లా నేతల్లో నయా జోష్ నింపిందని చెప్పవచ్చు.

# కడపపై అపోహలు తొలిగాయి

**మహానాడు విజయవంతం సీఎం చంద్రబాబు నాయకత్వంపై విశ్వాసానికి నిదర్శనం**

**టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా, మంత్రులు సవిత, మండిపల్లి..**

కడప బ్యూరో - మేజర్‌న్యూస్: చరిత్రలో నిలిచిపోయేలా కడప గడపలో నిర్వహించిన టీడీపీ కడప మహానాడు సూపర్ సక్సెస్ అయ్యిందని జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్. సవిత ఆనందం వ్యక్తంచేశారు. మహానాడు విజయవంతానికి కృషి చేసిన టీడీపీ ఉమ్మడి కడప జిల్లా నాయకులకు, కో ఆర్డినేషన్ కమిటీ సభ్యులకు ఆమె ధన్యవాదాలు తెలియజేశారు. కడప మహానాడు విజయంతం కావడంతో, గురువారం నగరంలోని ఓ హోటల్ నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి రాంప్రసాద్ రెడ్డి, టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర టీడీపీ నాయకులతో కలిసి ఆమె పాల్గొని మాట్లాడారు. కడప మహానాడు విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ పేరు పేరునా ఆమె పేరు పేరునా ధన్యవాదాలు తెలియజేశారు. చరిత్రలో నిలిచిపోయేలా కడప గడపలో టీడీపీ మహానాడు సూపర్ సక్సెస్ అయ్యిందన్నారు. ఉమ్మడి కడప జిల్లా టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా, సమన్వయంగా మహానాడును దిగ్విజయంగా నిర్వహించారు. మహానాడు నిర్వహణకు నియమించిన 13 కమిటీ సభ్యులు కూడా ఈ విజయంలో కీలక పాత్ర పోషించారు. మహానాడు విజయవంతమవ్వడంలో తాను కూడా భాగస్వామ్యం కావడం అదృష్టమన్నారు. రాయలసీమను అభివృద్ధి చేసింది. చేస్తుందీ కూడా సీఎం చంద్రబాబునాయుడేనన్నారు. రాయలసీమ అభివృద్ధిపై సీఎం చంద్రబాబుకు ప్రత్యేక విజన్ ఉందన్నారు. రాయలసీమలో 2019 వరకూ టీడీపీ హయాంలో రూ.13 వేల కోట్లను నీటిపారుదల ప్రాజెక్టులకు ఖర్చు చేశామన్నారు.

**కడప గడ్డ టీడీపీకి అడ్డా...**

రాయలసీమ అభివృద్ధి టీడీపీతోనని, రక్తం పారేచోట అభివృద్ధి బాటలు వేయిస్తున్నామని జిల్లా ఇన్చార్జి మంత్రి సవిత పేర్కొన్నారు. టీడీపీ మహానాడు విజయంతం కావడంతో కొన్ని దుష్టశక్తులు కుమిలిపోతున్నాయన్నారు. కడప తమ గడ్డ అని నిన్నటి భీరాలు పలికిన కొందరికి నిన్నటి మహానాడుతో భ్రమలు తొలిగిపోయాయన్నారు. టీడీపీకి కడప గడ్డ అడ్డా అని మంత్రి సవిత స్పష్టంచేశారు.

**చంద్రబాబుపై ప్రజలకు అపార నమ్మకం : టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా**

టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ, చంద్రబాబు ప్రభుత్వంపై ప్రజలకున్న అపారమైన నమ్మకం మరోసారి రుజువైందన్నారు. కడప మహానాడు కనీవిని ఎరుగని రీతిలో విజయవంతమైందని ఆనందం వ్యక్తంచేశారు. భవిష్యత్తులో కడప మహానాడు స్ఫూర్తితో మహానాడులను విజయవంతం చేస్తామన్నారు. మహానాడు వేదికలు పలు తీర్మానాలు చేశామన్నారు.

**కడపలో పదికి పది గెలుస్తాం : మంత్రి రాంప్రసాద్ రెడ్డి**

మొట్టమొదటిసారిగా కడపలో మహానాడు నిర్వహణకు అవకాశమిచ్చిన సీఎం చంద్రబాబుకు, మంత్ర లోకేశ్ కు రాష్ట్ర రోడ్డు, భవనాల శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. కడప మహానాడుకు రాయలసీమలోని అన్ని నియోజక వర్గాల నుంచి ప్రజలు, టీడీపీ కార్యకర్తలు భారీగా తరలొచ్చారన్నారు. ఈ విజయంతో రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో జిల్లాలో పదికి పది శాసనసభ స్థానాలు కైవసం చేసుకుంటామని ధీమా వ్యక్తంచేశారు. ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు, పుత్తా చైతన్యరెడ్డి, ఎమ్మెల్సీ రాంభూపాల్ రెడ్డి, పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసుల రెడ్డి మాట్లాడుతూ, కడప మహానాడు విజయంతం కావడంతో టీడీపీ శ్రేణుల్లో నూతనోత్తేజం వచ్చిందని తెలిపారు. మహానాడు వేదికగా రాయలసీమ ఉజ్వల భవిష్యత్తుకు సీఎం చంద్రబాబు భరోసా ఇచ్చారన్నారు. రాయలసీమను సస్య శ్యామల చేయడమే కాకుండా సుసంపన్నం చేస్తున్నందుకు సీఎం చంద్రబాబుకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. హంద్రీ-నీవా ప్రాజెక్టు కోసం ప్రస్తుతం రూ.3,873 కోట్లు ఖర్చు పెడుతున్నామన్నారు. మరో పది రోజుల్లో స్టీల్ ప్లాంట్ పనులు మొదలు పెడతామన్నారు. రూ.వెయ్యి కోట్లతో గాలేరు-నగరి నుంచి కడపకు నీరు తీసుకొస్తామన్నారు. మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి మాట్లాడుతూ, ప్రజలతో పాటు ప్రకృతి కూడా టీడీపీ మహానాడు విజయవంతానికి సహకరించిందన్నారు. రాయలసీమ బిడ్డగా సీఎం చంద్రబాబునాయుడు ఈ ప్రాంత అభివృద్ధికి విశేష కృషి చేస్తున్నారన్నారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే మాధవిరెడ్డి, భూపేష్ రెడ్డి, సీహెచ్ జగన్ మోహన్ రాజు కూడా తదితరులు కూడా పాల్గొన్నారు.



# యోగాతో మానసిక ప్రశాంతత

### ఎంపిడిఓ కిరణ్ మోహన్ రావు




**చెన్నూరు, మేజర్‌న్యూస్ :** ప్రతీ రోజు యోగా చేయడం వలన అనారోగ్య సమస్యలు దూరం కావడంతో పాటు మానసిక ప్రశాంతత లభిస్తుందని ఎంపిడిఓ కిరణ్ మోహన్ రావు అన్నారు.స్థానిక మండల పరిషత్ అవరణంలోని సమావేశం భవనంలో ఉద్యోగులకు ఇస్తున్న యోగ శిక్షణలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ ప్రతి ఒక్కరి జీవన శైలిలో యోగా దినచర్యగా ఉండాలన్నారు.ప్రతీ రోజూ కొద్దిసేపు యోగా,వ్యాయామం చేస్తే ఆరోగ్యంగా ఉంటారని వివరించారు.ప్రతి రోజు యోగ చేయడం వల్ల మెదడు పై ఒత్తిడి సమస్యలు తగ్గుతాయన్నారు. యోగతో మానసిక ఉల్లాసం కలుగుతుందని తద్వారా పనుల పై ఏకాగ్రత పెరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో శ్రీ కృష్ణ యోగ కేంద్రం యోగ శిక్షకులు వెంకటేశ్వర్లు,అన్ని శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు.

# నేడు 7156 మందికి పింఛన్ల పంపిణీకి సర్వం సిద్ధం

### 125మంది సచివాలయ ఉద్యోగులచే పంపిణి ఎంపీడీవో హరికృష్ణ

**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని 15 సచివాలయాల పరిధిలో నేడుశనివారం 7156 మందికి 3,04,32,500 పింఛన్ దారులకు పంపిణీ చేయనున్నట్లు ఎంపీడీవో ఓ ప్రకటనలో తెలిపారు. శుక్రవారం ఎంపీడీవో హరికృష్ణ ఈ సందర్భంగా మాట్లాడుతూ సచివాలయ ఉద్యోగులకు నగదు విత్ డ్రా చేసి ఇవ్వడంజరిగిందని శనివారం ఉదయం7 గంటల నుండే పించన్దారుల ఇంటి వద్దనే' సచివాలయ ఉద్యోగులు పింఛన్ ఇవ్వడంజరుగుతుందని తెలిపారు. పింఛన్ల పంపిణీలోఉద్యోగస్తులు అలసత్వం వహించరాదని, అలసత్వం వహిస్తే వారి మీద క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేశారు. మండలంలో 125 మంది సచివాలయ సిబ్బందితో పింఛన్లు పంపిణీ చేస్తున్నట్లు ఎంపీడీవో హరికృష్ణ తెలిపారు.

## పోరుమామిళ్లలో సిఐటియు 55వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్:** పోరుమామిళ్లలో కరెంట్ ఆఫీస్ ముందు సిఐటియు 55వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు భైరవ ప్రసాద్ ఆధ్వర్యంలోజెండాఆవిష్కరణ చేశారు. అనంతరం భైరవ ప్రసాద్ మాట్లాడుతూ సిఐటియు మే 30, 1970 సంవత్సరంలో కలకత్తా నగరంలో ఐక్యత పోరాటం అనే నినాదంతో ఆవిర్భవించడం జరిగిందని పేర్కొన్నారు. 54 సంవత్సరాల పాటు కార్మికుల హక్కుల కోసం, వారి శ్రేయస్సు కోసం రాజీలేని పోరాటాలు దేశవ్యాప్తంగా ఎన్నో చేశారన్నారు. ఇప్పుడు అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్మికులను బానిసలుగా చేసి దానికోసం నాలుగు లేబర్ కోడ్స్ తీసుకుని వచ్చిందన్నారు. 29 లేబర్ కోడ్ చట్టాలను కుదించి నాలుగు లేబర్ కోడ్స్ గా మార్చి కార్మికుల పైన మరింత పని భారము మోసే మోపే దానికోసం కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం, రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు. లేబర్ కోడ్స్ రద్దు అయ్యే వరకు రాజీలేని పోరాటం చేస్తామన్నారు. జులై 9వ తేదీన దేశవ్యాప్తంగా అన్ని కార్మిక సంఘాలను కలుపుకొని సమ్మె చేస్తున్నామ న్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్మికులను మతం పేరు తో విభజిస్తుందన్నారు. కార్మికులు కర్షకులు రైతులు ఐక్యమైతే భారతదేశంలో బిజెపి నామరూపం లేకుండా పోతుందేనే భయంతో ఈ విధంగా కార్మికుల మధ్య ఐక్యత లేకుండా చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు గురయ్య, గౌసియాభేగం, నారాయణ, బీబీ, మేరీ, ఓబులమ్మ కార్మికులు పాల్గొన్నారు.

# కార్యకర్తల కృషితోనే మహానాడు విజయం

(మొదటి పేజీ తరువాయి)

కార్యకర్తలైన ప్రతి ఒక్కరికి ముందుగా అభినందనలు అన్నారు, మహానాడు నిర్వహణ బాధ్యతను కడప జిల్లాకు అప్పగించినప్పుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మన పట్ల ఉన్న నమ్మకంతో మహానాడు కార్యక్రమాన్ని పబ్బాపురంలో పెట్టారు, కమలాపురంలో ఏటువంటి కార్యక్రమం చేపట్టిన మనం చేయగలమన్న నమ్మకం ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఉంది, ఆ నమ్మకాన్ని నిజం చేసేందుకు ప్రతి కార్యకర్త శ్రమించాడు, మహానాడు కార్యక్రమం ఎటువంటి ఆటంకాలు లేకుండా దిగ్విజయంగా సాగేందుకు ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి నెల రోజులుగా పబ్బాపురంలోనే తిరుగుతూ ప్రతిరోజు తన సూచనలు సలహాలు ఇస్తూ ప్రతి ఒక్కరితో సమన్యం పాటిస్తూ నిర్వహించారన్నారు, మహానాడు 27 28 29 మూడు రోజులపాటు నిర్వహించగా మూడవరోజు లక్షల్లో వచ్చిన జనానికి అన్ని వసతులు కల్పిస్తూ, స్టేజి ఏర్పాటు, సభా స్థలం, పరిశీలన గ్రౌండ్, శుభ్రపరచడం వాహనాల పార్కింగ్ దగ్గరుండి ఎమ్మెల్యే చేపించారన్నారు, మహానాడు కార్యక్రమం విజయవంతంగా జరగడంపై చంద్రబాబు నాయుడు హర్షం వ్యక్తం చేస్తూ కార్యక్రమ విజయానికి పాటుపడ్డ ఎమ్మెల్యే కృష్ణ చైతన్యరెడ్డిని సభలో అభినందించారని తెలిపారు, కడప జిల్లాలో మహానాడు జరిగినట్లు ఎక్కడ జరగలేదని రాష్ట్ర నాయకత్వం అభినందనలు తెలిపారు, కమలాపురం నియోజకవర్గం పరిధిలోని కార్యకర్తల కష్టం వారి కృషి తోనే గొప్ప పేరు వచ్చిందన్నారు, అలాగే మూడు రోజులపాటు మహానాడు విజయానికి సహకరించిన పోలీస్ సిబ్బంది, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా వారికి అభినందనలు తెలిపారు, ఈ కార్యక్రమంలో జిల్లా టిడిపి ముస్లిం మైనార్టీ అధ్యక్షులు ఖాదర్బాషా, రాఘవరెడ్డి, ఎల్లారెడ్డి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మాజీ చైర్మన్ జంపాల నరసింహారెడ్డి, దాది రామయ్య, సూర్య సుబ్బారెడ్డి, బాబుల్, వెంకట సుబ్బారెడ్డి, మల్లేష్ రాయల్ పాల్గొన్నారు..

## ప్రైవేట్ స్కూళ్ల గుర్తింపును 10 ఏళ్లకు పెంచడం హర్షనీయం

### ఉషా కిరణ్ స్కూల్ కరస్పాండెంట్ బీఎస్ రమణారెడ్డి




**వేంపల్లి, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేట్ స్కూల్స్‌కి ఇస్తున్న గుర్తింపుని 8 సంవత్సరాల నుండి పది సంవత్సరాలకు పెంచడం హర్షనీయమని కడప జిల్లా గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలల యాజమాన్య సంఘం జిల్లా అధ్యక్షులు బీఎస్ రమణారెడ్డి అన్నారు. ఫిబ్రవరి మూడవ తేదీన రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ ప్రతినిధులతో ఉండవల్లి లో ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రైవేట్ పాఠశాలలకు ప్రస్తుతం ఇస్తున్న ఎనిమిది సంవత్సరాల గుర్తింపును 10 సంవత్సరాలకు పెంచుతామని ఇచ్చిన హామీ మేరకు జీవో ఎంఎస్ నెంబర్ 24 ను జారీ చేయడం పట్ల నారా లోకేష్‌కి, ఈ విషయంలో ప్రత్యేక చొరవ తీసుకొని జీవో జారీ చేయడానికి కృషిచేసిన పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డికి ధన్యవాదాలు తెలియజేశారు.

## ఉపాధి హామీ శ్రామికులతో యోగా నిర్వహించిన ఎంపీడీవో కుళ్ళాయమ్మ



**వేంపల్లి, మేజర్‌న్యూస్:** అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించు కొని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నెల రోజుల పాటు యోగంద్ర - 2025 నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా వేంపల్లి ఎంపీడీవో కుళ్ళాయమ్మ నందిపల్లి,కత్తలూరు ఉపాధి హామీ శ్రామికులకు యోగ మీద అవగాహన కల్పించి ఆసనాలు,ధ్యానం, ప్రాణాయామం మీద యోగ నిపుణులు రాజశేఖర్ మరియు గంగాధర తో అవగాహన కల్పించారు. యోగ అనేది మన దేశానికి వారసత్వంగా వస్తుంది. భారతీయ జీవన విదానంలో ఒక భాగం అని ఎంపిడివో తెలియజేశారు. ధ్యానం వల్ల మానసిక ప్రశాంతత, దేహ దారుఢ్యం లభిస్తాయని డాక్టర్ వైద్యనాద్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బాలుర పాఠశాల పిడి రాజశేఖర్, ఏపీవో పార్వతి, నంది పల్లె పంచాయతీ కార్యదర్శి చరణ్ కుమార్, కత్తలూరు పంచాయతీ కార్యదర్శి శివకుమార్, కత్తలూరు సచివాలయ సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# పోరుమామిళ్ల మండలంలో వికసిత కృషి సంకల్ప అభియాన్



**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్:** పోరుమామిళ్ల మండలంలోని పులివీడు, సిద్దవరం, రాజా సాహెబ్ పేట గ్రామాలలో కృషి విజ్ఞాన కేంద్రం వనిపెంట వారు వికసిత కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఇందులో భాగంగా వివిధ ఉద్యాన, వ్యవసాయ, పశుసంవర్ధక శాఖ అధికారులు, విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు, ముఖ్యంగా జాతీయ చిరుధాన్యాల ప్రధాన శాస్త్రవేత్తలు పాల్గొని రైతులకు వివిధ పంటల పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. డాక్టర్ బాలకృష్ణ, సీనియర్ శాస్త్రవేత్త మరియు అధిపతి అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. కెవికె తరఫున ప్రచురించిన వివిధ ప్రచురణలను మరియు జిగురు అట్టలను రైతు సోదరులు పంచిపెట్టారు. ప్రభుత్వం తరఫున వివిధ పథకాలు, సబ్సిడీల గురించి వివరంగా వివరించారు, ఈ కార్యక్రమంలో డాక్టర్లు సుబ్బరాయుడు, ప్రసాద్, ఉమాకాంత్, శ్రీవల్లి, ఫిరోజ్ హుస్సేన్, శ్రీనివాస్ రెడ్డి (ఉద్యాన శాఖ అధికారి) చంద్రశేఖర్, ఆత్మ, ఉద్యాన సహాయకులు, ఎంఐ ఏవో మహేష్ బాబుతో పాటు రైతు సోదరులు అధికంగా పాల్గొని సభను జయప్రదం చేశారు.

# వైఎస్‌ఆర్ ఘాట్‌కు నివాళులర్పించిన శ్యామలా రెడ్డి



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** మండలంలోని ఇడుపులపాయ వ్యవసాయ క్షేత్రంలో ఉన్న వైఎస్ఆర్ సమాధికి వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి శ్యామలా రెడ్డి ఘనంగా నివాళులర్పించారు. శుక్రవారం వేంపల్లెలోని సతీష్ రెడ్డి ఇంటికి వైసీపీ అధికార ప్రతినిధి శ్యామలా రెడ్డి విచ్చేశారు. అనంతరం వైసీపీ నేతలతో కలిసి ఇడుపులపాయ వ్యవసాయ క్షేత్రంలో ఉన్న వైఎస్ఆర్ సమాధి వద్దకు వెళ్లారు. అలాగే వైఎస్ఆర్ సమాధికి పుష్ప గుచ్చం పెట్టి ఆయన చేసిన పథకాలను గుర్తు చేసుకున్నారు. ఈమె వెంట వైసీపీ నేతలు రోహన్ నాగిరెడ్డి, చక్రాయపేట మండల కన్వీనర్ బెల్లం ప్రవీణ్ కుమార్ రెడ్డి, చక్రాయపేట జెడ్పిటిసి శివప్రసాద్ రెడ్డి, సతీష్ రెడ్డి తనయుడు రోహన్ నాగిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఈశ్వర్ రెడ్డి, గండి చైర్మన్ కావలి కృష్ణ తేజ, వైయస్సార్ కాంగ్రెస్ నేతలు వెంకటసుబ్బయ్య, శంకర్ రెడ్డి, శేషారెడ్డి, సుబ్బిరెడ్డి, పట్టం ప్రతాప్, మీగడ సుధాకర్ రెడ్డి,ఎల్.ఎన్. కృష్ణారెడ్డి,ఎల్.ఎన్. వెంకట్రామిరెడ్డి, సుబ్బారెడ్డి, వేముల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## లింగాల మసీదు వీధిలో త్రాగునీటి పైపులైను ఏర్పాటు



లింగాల, మేజర్‌న్యూస్: లింగాల మండలంలోని లింగాల గ్రామంలో మసీదు వీధిలో తాగునీటి సమస్య గత కొద్ది కాలం నుండి తాగునీటి కోసం వేరే వీధి నుండి తెచ్చుకునే పరిస్థితి ఉండేది, ఆ సమస్య ఆ వీధి ప్రజలు లింగాల సర్పంచ్ జూలువకర్ దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే ఆ సమస్య సర్పంచ్ ఆధ్వర్యంలో మసీదు వీధిలో నూతనంగా పైపులైను ఏర్పాటు చేసి ఇంటింటికి కుళాయిలను ఏర్పాటు చేశామన్నారు. ఆ మసీదు ప్రజలు నీటి సమస్య తీరడంతో సంతోషం వ్యక్తం చేశారు.

# మహానాడు విజయవంతం జీర్ణించుకోలేని వైసీపీ నాయకులు

**వైస్సార్‌కు వైసీపీకి అస్సలు సంబంధమే లేదు : బిటెక్ రవి**



**పులివెందుల, మేజర్‌న్యూస్:** కడపలో మహానాడు విజయవంతం అవ్వటాన్ని జీర్ణించుకోలేని వైసీపీ నాయకులు. పులివెందులలో టీడీపీ జెండాలు, ఫ్లెక్సీలు తొలగించి ఆనందం పొందారని ఆ పార్టీ నియోజకవర్గ ఇన్ ఛార్జ్ బీటెక్ రవి ఆక్షేపించారు. పులివెందులలో వైఎస్ విగ్రహాల కూడలికి పార్టీ జెండాలు, ఫ్లెక్సీలు కడితే.. నిర్దాక్షణంగా తొలగించారని మండిపడ్డారు. వైస్సార్ కాంగ్రెస్ సీఎంగా చనిపోయాడు.ఏదైనా కాంగ్రెస్ పార్టీ వాళ్ళు అడగాలి గాని మీరు అడ గడం ఏంటి ? వైస్సార్ ను రాముడు వివేకానంద రెడ్డి లక్ష్మణుడు అని అంటుం టారు కదా మీరు మరి అటువంటి లక్ష్మణుడు చనిపోతే అందుకు కారణం అయిన నిందితులను కాలర్ పట్టుకొని ఎందుకు అడగలేదు ఇదేనా మీకు వైస్సా ర్ మీద ఉన్న అభిమానం, వైస్సార్ బిడ్డ షర్మిలని ఇబ్బందులు పెడుతున్నప్పుడు వైస్సార్ అభిమానులు ఎందుకు నిలదీయలేదు. మేము జగన్ లాగా వైస్సార్ సతీ మణి విజయమ్మ మీద కేసులు పెట్టలేదు. వైఎస్ మీద పులివెందుల నాయ కులకు నిజంగా ప్రేమ ఉంటే...వైస్సార్ ఆత్మ క్షోభించేలా ప్రవర్తిస్తున్న వారిని ప్రశ్నించలేదని మిమ్మల్ని అడుగుతున్నాను దీనికి సమాధానం చెప్పండి.కడపజిల్లా అభివృద్ధి కోసం సీఎం చంద్రబాబు ప్రణాళికలు సిద్ధం చేశారు కడపజిల్లా వాసుల చిరకాల వాంఛ కడప ఉక్కు సాకారం అవుతుంది. బనకచెర్ల ప్రాజెక్టు పూర్తి అయ్యితే రాయలసీమ అనేది సస్యశ్యామలం అవుతుంది. రాయలసీమ మీద సీఎం చంద్రబాబు ప్రత్యేక దృష్టి సారించారు.

# రైతులపై కూటమి ప్రభుత్వం కక్ష

**గండి ఆలయం కుంబాభిషేకంలో పవన్ కళ్యాణ్ ఎందుకు నోరు మెదపడం లేదు..**

**వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి శ్యామలారెడ్డి**

**చక్రాయపేట, మేజర్‌న్యూస్ :** చక్రాయపేట మండలం లో శు క్రవారం వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి శ్యామల రెడ్డి పర్యటించారు. 5300 కోట్ల రూపాయల వ్యయంతో రైతులకు ఉపయోగపడేలా నిర్మిస్తున్న కాలేటీవాగు ప్రాజెక్టు పనులు నిలిపివేశారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం ఏడాది అయినా కనీసం పనులు మొదలు పెట్టకపోవడం దారుణం అన్నారు. చంద్రబాబు నాయుడు పులివెందులపై కక్ష పెంచుకున్నాడని రైతులపై ఎందుకింత వివక్ష చూపిస్తున్నారని మండిపడ్డారు. 0.25 టీఎంసీల నుండి 1.25 ల సామర్థ్యానికి పెంచి వైయస్ జగన్మోహన్ రెడ్డి హయాంలో నిర్మిస్తున్న కాలేటి వాగు ప్రాజెక్ట్ పూర్తయితే కుప్పం వరకు రైతులకు నీరు అందించే అవకాశం ఉంటుందని 90% పూర్తయిన కాలేటి వాగు ప్రాజెక్టు శిథిలావస్థకు రాకుండా కూటమి ప్రభుత్వం పనులు ప్రారంభించాలని అన్నారు. అనంతరం గండి క్షేత్రంలో పర్యటించి అక్కడ జరుగుతున్న ఆలయ పునః నిర్మాణ పనులను ఆమె పరిశీలించారు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత మొట్టమొదటి శిలాఫలకం గండిక్షేత్రంలోనే ప్రారంభించారని ఆంజనేయ స్వామి ఆలయ నిర్మాణానికి 28 కోట్ల రూపాయలను మంజూరు చేసారన్నారు. వైఎస్ఆర్సిపి హయాం లోనే ఆలయ నిర్మాణ పనులు పూర్తయిన కూటమి ప్రభుత్వం అంజన్న మూలవిరాట్ దర్శనం భక్తులకు కల్పించకపోవడం బాధాకరమన్నారు. వచ్చే శ్రావణ మాసాలలో రాష్ట్ర నలు మూలాల నుండి దాదాపు10 లక్షల మంది భక్తులు దర్శనానికి వస్తుంటారని మూలవిరాట్ దర్శనం లేకుండానే భక్తులను వెనక్కి పంపే విధంగా కూటమి నాయకులు ప్రయత్నం చేస్తున్నారని ఇది మంచి పద్ధతి కాదని త్వరగా ఆలయాన్ని ప్రారంభించి మూలవిరాట్ దర్శనాన్ని



భక్తులకు కల్పించాలని ఆమె కోరారు. సనాతన ధర్మం అంటూ ఆలయాలు తిరిగే పవన్ కళ్యాణ్ కు పుణ్యక్షేత్రంలో ఉన్న సమస్యలు పట్టలేధా అని ఆమె ప్రశ్నించారు. అనంతరం ఆమె ఇడుపులపాయలోని వైయస్సార్ ఘాటు వద్దకు వెళ్లి దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి సమాధి వద్ద నివాళు లర్పించారు ఆయన రాష్ట్రానికి అందించిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ బెల్లం ప్రవీణ్ కుమార్ రెడ్డి జెడ్పిటిసి శివప్రసాద్ రెడ్డి, సతీష్ రెడ్డి తనయుడు రోహన్ నాగిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఈశ్వర్ రెడ్డి, గండి చైర్మన్ కావలి కృష్ణ తేజ, వైయస్సార్ కాంగ్రెస్ నేతలు వెంకటసుబ్బయ్య, శంకర్ రెడ్డి, శేషారెడ్డి, సుబ్బిరెడ్డి, పట్టం ప్రతాప్, మీగడ సుధాకర్ రెడ్డి ఎల్.ఎన్. కృష్ణారెడ్డి, ఎల్.ఎన్. వెంకట్రామిరెడ్డి, సుబ్బారెడ్డి, వేముల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు

# విద్యా రంగానికి ఎన్నో సంస్కరణలు తెచ్చిన ఘనత జగన్ దే

(మొదటి పేజీ తరువాయి)

రవికుమార్ రెడ్డి, మండల కన్వీనర్ చంద్ర ఓబుల్ రెడ్డి, ఉపాధ్యక్షుడు మునీర్, యువ నాయకుడు రోహన్ నాగిరెడ్డిలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె విలేకరులతో మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల్లో ఇప్పటిరకు ఏ ముఖ్యమంత్రి చేయనంత రూ 72.500 కోట్లు విద్యా రంగానికి జగన్ మోహన్ రెడ్డి ఖర్చు చేశారని చెప్పారు. అందులో భాగంగా ఎన్నో ప్రభుత్వ కళాశాలలు మంజూరు చేయడం జరిగిందన్నారు. అందులో వేంపల్లెలో వైఎస్ఆర్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాలలకు రూ 20 కోట్లు నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. 60 శాతం పనులు పూర్తి కావడం జరిగిందని చెప్పారు. తర్వాత కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది కావస్తున్న పెండింగ్ పనులు చేయక పోవడం శోచనీయమన్నారు. పెండింగ్ బిల్లులు కాంట్రాక్టర్ కు మంజూరు చేయక పోవడంతో ఎక్కడి పనులు అక్కడే వదలి వేసి వెళ్లి పోవడం జరిగిందని చెప్పారు. పెండింగ్ పనులు పూర్తి చేస్తే ఎక్కడ జగన్ మోహన్ రెడ్డికి పేరు వస్తుందోనని వాటిని పట్టించుకున్న పాపాన పోలేదని చెప్పారు. వేంపల్లె ప్రభుత్వ డిగ్రీ కళాశాల మంచి అనువైన వాతావరణంలో నిర్మించినప్పటికీ కూటమి ప్రభుత్వం పెండింగ్ పనులు పూర్తి చేసేందుకు దృష్టి సారించలేదని చెప్పారు. కాంట్రాక్టర్ కు పెండింగ్ బిల్లులను మంజూరు చేస్తే ఎంతో మంది విద్యార్థులు ఇక్కడికి వచ్చి చదువుకొనేందుకు అవకాశం ఉంటుందని అలాగే వారి భవిష్యత్తు కూడ చాలా బాగుంటుందని కాబట్టి విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ కు చిన్న విన్నపం చేస్తున్నామని చెప్పారు. విద్యార్థుల భవిష్యత్తుకు విద్య ఒక్కటే వెలుగు నిచ్చేటువంటి అసలైన జ్యోతి అని మంత్రి లోకేష్ గమనించాలని కోరారు. ట్రాఫిక్ సమస్య ఎక్కువగా ఉండడంతో భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని వేంపల్లె పట్టణంలోని హనుమాన్ జంక్షన్ నుండి నాలుగు రోడ్ల కూడలి మీదుగా రాజీవ్ కాలనీ వరకు 72 అడుగుల మేర రోడ్డు విస్తరణతో పాటు అండర్ డ్రైనేజీ పనులను గత ప్రభుత్వం ప్రారంభించిదని చెప్పారు. అయితే కూటమి ప్రభుత్వం రావడంతో ఎక్కడి పనులు అక్కడే నిలిచి పోవడం జరిగిందని చెప్పారు. బిల్లులు మంజూరు చేయకుండా కాంట్రాక్టర్ పారిపోయే విధంగా కూటమి ప్రభుత్వం చేసిందని చెప్పారు. పనులు జరగక పోవడంతో ప్రజలు, వ్యాపారులు దుమ్ము, ధూళితో చాలా అవస్థలు పడుతున్నారని చెప్పారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం రాజకీయ కోణంలో చూడకుండా ఆలోచించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా పెండింగ్ పనులు పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి నేతలు భారతి, రామచంద్రారెడ్డి, భరత్, సునీల్, అసనయ్య, గాతాల శ్రీను, లోకేష్ పాల్గొన్నారు.

## మహానాడుకు భారీగా తరలి వెళ్లిన తెలుగు తమ్ముళ్లు

**శభాష్ అనిపించుకున్న రితీష్ రెడ్డి**



**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ :** బద్వేల్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త రితీష్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు కలసపాడు, కాశినా యన, పోరుమామిళ్ల మండలాలకు చెందిన తెలుగు తమ్ముళ్లు గురువారం కడపలో జరిగిన మహానాడు బహిరంగ సమావేశానికి సుమారుగా మూడు మం డలాల నుంచి పదివేలకు పైగా తరలి వెళ్లారు. మహానాడు సభకు వెళ్లే ఏర్పా ట్లను రితీష్ కుమార్ రెడ్డి వ్యక్తిగత సలహాదారుడు బిజి వేముల రాజశేఖర్ రెడ్డి నాయకులను, కార్యకర్తలను, ప్రజలను బస్సులు ఎక్కించడంలో సఫలీకృతుడ య్యాడు. బద్వేల్ నియోజకవర్గం 7 మండలాల నుండి కడపకు సుమారుగా 25 వేలకు పైగా జనాలు వెళ్లినట్లు సమాచారం. ఏది ఏమైనా బద్వేల్ తెలుగుదేశం పార్టీ యువనేత మరియు సమన్వయకర్త రితేష్ కుమార్ రెడ్డి జన సమీకరణలో శభాష్ అనిపించుకుని, అధిష్టానం నుండి మెప్పు పొందడం జరిగింది.

## చిన్న కుడాల గ్రామంలో శ్రీ గంగమ్మ తల్లి కోలాట కార్యక్రమం



**లింగాల, మేజర్‌న్యూస్:** లింగాల మండలంలోని చిన్న కుడాల గ్రామం లో శనివారం శ్రీ గంగమ్మ తల్లి కోలాట బృందం వారిచే గజ్జ పూజ కార్యక్రమం నిర్వహించారు. ఉదయం 8:00 గంటల నుండి గజ్జ పూజ కార్యక్రమం అనంతరం కలశ ఆరాధన మహోత్సవం, రాత్రి 8:00 గంటలకు గంగమ్మ తల్లి కోలాట ప్రదర్శన, ఆదివారం ఉదయం 6 గంటలకు శ్రీ సీతారాముల మంగళహారతితో ఈకార్యక్రమంలో ముగుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమం విజయవంతం చేయాలని గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు యువత తెలిపారు.

## యోగాంధ్ర పక్కాగా నిర్వహించాలి

**కడప ప్రతినిధి - మేజర్‌న్యూస్**

ఈనెల 21 నుండి జూన్ 21 వరకు"యోగాంధ్ర- 2025" మాసోత్సవాల్లో నిర్వహించే అన్ని కార్యక్రమాలను పక్కాగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు. నెల రోజుల పాటు "యోగాంధ్ర- 2025"పై నిర్వహించే వివిధ కార్యక్రమాలు, పీఎం-సూర్యఘర్ పథకం, ఎన్టిఆర్ వైద్యసేవలు, స్వచ్ఛఆంధ్ర, హరితాంధ్ర, హౌసింగ్ తదితర అంశాలపై.. శుక్రవారం సాయంత్రం అమరావతి నుండి రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి విజయానంద్ అన్ని జిల్లాల కలెక్టర్లతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. స్థానిక కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలు నుండి జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి తోపాటు జేసీ అదితిసింగ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి మాట్లాడు తూ.. 11వ యోగా దినోత్సవం సందర్భంగా విశాఖపట్నంలో జరగబోయే కార్యక్రమంలో గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాల్గొంటారని దీనికి రాష్ట్రవ్యాప్తంగా రెండు కోట్ల మంది హాజరయ్యే లక్ష్యంతో అధికారులు ప్రజలను ప్రోత్సహించాలన్నారు. నెల రోజులపాటు జరిగే ఈ కార్యక్రమంలో ఒక్కొక్క రోజు ఒక్కో జిల్లాలో రాష్ట్రస్థాయి కార్యక్రమం ఉంటుందన్నారు. ప్రతి జిల్లాలో ముఖ్యమైన పర్యాటక కేంద్రాలను గుర్తించి అక్కడ ప్రత్యేకంగా యోగా కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి విజన్-2047 లో పేర్కొన్న విధంగా ఆరోగ్య ఆంధ్రను నిర్మించడానికి పలు కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. యోగాపై గ్రామ, మండల, జిల్లా స్థాయి పోటీలను నిర్వహించాలని సూచించారు.

**యోగ రోడ్డులను ప్రజలందరికీ తెలియచేయండి...**

జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రధాన మునిసిపాలిటీలలో, ప్రతి గ్రామంలో యోగ రోడ్డులను ప్రజలందరికీ తెలియజేసి ప్రతిరోజు ఉదయం 6 గంటల నుండి 7 గంటల వరకు ప్రజలందరూ యోగా చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రతి ఆదివారం ఉదయం పట్టణాలు, గ్రామీణ ప్రాంతాల్లోని సంస్థాగత, పబ్లిక్ ప్రదేశాల్లో జిల్లాలో యోగా క్యాంపెయిన్ లను నిర్వహించాలన్నారు.

**ముఖ్యమైన పర్యాటక కేంద్రాల్లో యోగ..**

మే 30న ఒంటిమిట్ట దేవాలయ ప్రాంగణంలో, దక్షిణ ద్వారము ఉద్యానవనంలో యోగ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. జూన్ 5న సిద్దవటంకోట వద్ద, జూన్ 12న శిల్పారామంలో, జూన్ 18 గండి కోట కోట/లోయ వద్ద ఉదయం 6 గంటల నుండి 8 గంటల వరకు యో గా కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతోందని, ఈ కార్యక్రమాల్లో ఆ యా ప్రాంత ప్రజలు విస్తృతంగా పాల్గొనాలని జిల్లా కలెక్టర్ కోరారు. యో గా శిక్షణ కోసం జిల్లాలోని ప్రజలందరూ రిజిస్ట్రేషన్ చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని సంబందిత అధికారులను ఆదేశించారు. మాస్టర్ ట్రైనర్స్ ట్రైనింగ్ పూర్తి చేయడం జరిగిందని, గ్రామస్థాయిలో యోగాపై నిర్వహిస్తున్న కాంపిటేషన్స్ సీరియస్‌గా నిర్వహించాలన్నారు. ప్రత్యేకించి ఫ్యామిలీ యోగా నిర్వహణలో భాగంగా మూడు కేటగిరీలు కలిసి పాల్గొనేలా చూడాలన్నారు. జూన్ 10వ తేదీ వరకు ఆశక్తి కలిగిన ప్రజలు రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చునన్నారు. సచివాలయ సిబ్బంది మీ ఇంటివద్దకే వచ్చి రిజిస్ట్రేష న్ చేస్తారన్నారు.

# కృషి సంకల్ప అభియాన్‌లో భాగంగా రైతులకు సలహాలు

బ్రహ్మంగారిమఠం మేజర్ న్యూస్ సోమి రెడ్డిపల్లి గ్రామములో ఆదివారం కృషి సంకల్ప అభియాన్ అనే కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి ప్రవీణ్ తెలిపారు. కార్యక్రమానికి కృషి విజ్ఞాన కేంద్రం వ్యవసాయ శాస్త్రవేత్తలు హాజరై రైతన్నలకు సలహాలు అనుభవిస్తా రన్నారు. వ్యవ సాయ ఉద్యాన పశువైద్య విశ్వవిద్యాలయాల శాస్త్ర వేత్తలు అధికారులు పాల్గొంటారని అన్నారు. భారత వ్యవసాయ పరిశోధన మండలి సంస్థ లైన భారత వరి పరిశోధన సంస్థ నూను గింజ ల పరిశోధన సంస్థ చిరుధాన్యాల పరి శోధన సంస్థ జాతీయ వ్యవసాయ పరిశోధన నిర్వహణ సంస్థ జాతీయ వ్యవసాయ విస్తరణ



నిర్వహణ తదితర సైతం కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఎంపిక చేసినా గ్రామాలకు ముగ్గురు శాస్త్రవేత్తలు వెళ్లి రైతుల సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. పంట క్షేత్రాలను సందర్శించి ఎలాంటి పంటలను సాగు చేయాలి అనేదానిపై రైతులకు వివిధ సంఘాల వారికి వివరించడం జరుగు తుందన్నారు. ఆధునిక పరికరాల వినియోగంలో స్మార్ట్ వ్యవసాయాన్ని పద్ధతులను తెలియజేయడం జరుగుతుందన్నారు. వ్యవసాయ డ్రోన్ల ప్రత్యక్ష ప్రదర్శనలు పంట వైవిధ్యకరణ యంత్ర ఆధారిత వ్యవసాయం గురించి రైతులకు తెలియజేస్తామన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి రైతు సద్వినియోగం చేసుకొని వ్యవసాయాన్ని లాభసటిగా చేసుకోవాలన్నారు.

# ఒకరోజు ముందుగా పెన్షన్ పంపిణీ




బద్వేల్ టౌన్ మేజర్ న్యూస్ ప్రభుత్వ మరియు జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల మేరకు జూన్ ఒకటో తారీఖు ఆదివారం అయినందున పెన్షన్ పంపిణీ కార్యక్రమం ఒకరోజు ముందు అనగా మే 31వ తారీఖు అనగా రేపు ఉదయం 7:00 గం.ల నుండి మొదలవు తుంది. కావున అందరూ అందుబాటులో వుండి పెన్షన్ తీసుకోవల్సిందిగా విజ్ఞప్తి చేయడమైనది.

# విద్యార్థులకు ఏకాగ్రత, పట్టుదల ఎంతో అవసరం



కలసపాడు మేజర్ న్యూస్. నేటి సమాజంలో విద్యార్థులకు ఏకాగ్రత, పట్టుదల, ఇష్టంతో కూడిన విద్య ఎంతో అవసరమని కలసపాడు మండల యుటిఎఫ్ అధ్యక్షులు జి. బాల ఓబయ్య అన్నారు. శుక్రవారం ఆయన కలసపాడు మండలంలో ఆర్.సి.యం చర్చి క్యాంపస్ లో సామెల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఉచిత స్పోకెన్ ఇంగ్లీష్ కార్యక్రమాన్ని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులలో సృజనాత్మక శక్తిని వెలికి తీసి ఎందుకు ఇలాంటి సమ్మర్ క్యాంపులు ఎంతో అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమాలు ఏర్పాటు చేయడం ద్వారా విద్యార్థులు మొబైల్ కు చెడు స్నేహాలకు దూరంగా ఉంటూ, చక్కగా చదువుతూ తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మంచి పేరును తీసుకురావాలని అన్నారు. అనంతరం విద్యార్థులకు మెదడుకు పదును పెట్టి, కొన్ని చిన్న చిన్న ప్రశ్నలు అడిగి వారి జ్ఞాపకశక్తిని పరిశీలించారు. అనంతరం ఆటపాటలతో చదువు ఎలా చదవాలి, కుటుంబాన్ని ఎలా ముందుకు తీసుకెళ్లాలి, గురువుల ఎడల భయభక్తులు కలిగి జీవించాలి, ఇలా కొన్ని మంచి మాటలతో పిల్లలను ఆకట్టుకున్నారు. తదనంతరం చదువుపై పాటలు పాడి విద్యార్థుల భవిష్యత్తు గురించి చక్కగా చెప్పారు. అనంతరం గొంటువారిపల్లి యూపీ స్కూల్ హిందీ పండిట్ జి. జయమ్మ మాట్లాడుతూ, విద్యార్థులు క్రమశిక్షణ కలిగి కష్టపడి చదివినట్లయితే ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని చెప్పారు. అనంతరం నాగలకుంట్ల ఉపాధ్యాయులు) చిన్ను మాట్లాడుతూ ఆడపిల్లలంటే లోకానికి ఎంతో విలువ కలిగిన వారిని, వారికి అన్ని రంగాలలో ప్రభుత్వం అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తుందని ఆయన అన్నారు. కనుక ప్రతి ఒక్క ఆడపిల్ల చదివి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏ.జి.బీఎస్సీ కోర్సు పూర్తి చేసిన జి. అనూష, డాక్టర్ జి. అవినాష్, చర్చి పెద్ద ఉపదేశి ఇసాక్, సుశీల పాల్గొన్నారు

# వైస్సార్సీపీని వీడి తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్న మైనార్టీ సోదరులు

## 15 కుటుంబాలు టిడిపిలో చేరిక

## పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన బీటెక్ రవి



పులివెందుల మేజర్ న్యూస్ పులివెందుల పట్టణంలోని స్థానిక సరస్వతీ విద్యా మందిరం వెనుక ఉన్న అయిషా మజీద్ విధిలో నివాసం ఉంటున్న షేక్. భాషా (వేల్పుల భాషా) వారి యొక్క కుటుంబాలు అతని అనుచరుల సభ్యులు రఫీ, వల్లి, మాబాషా, షబ్బీర్, భాషా, బాబావల్లి, హారీష్, మహమ్మద్, కరీముల్లా, సత్తార్, ఇమాంబి, సాధాకున్, మున్ని, షబానా, ఖాజాబీ, గౌసియా, తస్లిమ్ లతో కలిసి వైస్సార్సీపీ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. పులివెందుల నియోజకవర్గ ఇంచార్జ్ మారెడ్డి. రవీంద్రనాథ్ రెడ్డి, రాష్ట్ర హచ్ కమిటీ డైరెక్టర్ షేక్. మహబూబ్ బాషా, పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ ఖాసిం వల్లి టీడీపీ కండువా కప్పి పార్టీ లోకి అహ్మానిచ్చారు. అనంతరం బీటెక్. రవి మాట్లాడుతూ వార్డులో ఉన్న సమస్యలని పరిష్కరించే దిశగా వార్డ్ డెవలప్ కోసం కష్టపడి వచ్చే మున్సిపల్ ఎన్నికల్లో టీడీపీ గెలుపే ధ్యేయంగా ప్రతి ఒక్కరు పని చేయాలనీ టీడీపీలో కొత్తగా చేరినటువంటి వేల్పుల భాషాతో పార్టీ లో చురుగ్గా పని చేయాలనీ కష్టానికి తగ్గ ఫలితం ప్రతి ఒక్కరికి దక్కు తుందని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, మైనార్టీసోదరులు పాల్గొన్నారు.

# ప్రొద్దుటూరు వాగ్దేవి ఇంజనీరింగ్ కాలేజీ ఇకపై అటానమస్



ప్రొద్దటూరు, మేజర్ న్యూస్: స్థానిక వాగ్దేవి ఇంజనీరింగ్ కళాశాల ఇకపై అటానమస్ అని ప్రిన్సిపాల్ డాక్టర్ బి.సిద్దేశ్వరరావు, కరస్పాండెంట్ జి.హుస్సేన్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ఈ విషయమై వారు మాట్లాడుతూ తమ కళాశాలకు అటానమస్ హెూదా లభించిందని ఈ మేరకు యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) గురువారం ఉత్తర్వులు పంపారని, 2002లో ప్రారంభించిన ఈ కాలేజీ అనేక అంశాల్లో అత్యున్నత ప్రమాణాలతో మెరుగైన ఫలితాలు సాధించి మంచి పేరు సంపాదించుకుందని వివరించారు. ఇంజనీరింగ్ బిటెక్ విభాగంలో ఈఈఈ, ఈసిఈ, సిఎస్ఈ కోర్సులకు అటానమస్ హెూదా లభించిందని, తమ కళాశాల యూజీసీ అటానమస్ హెూదా సాధించడానికి కృషి చేసిన కళాశాల సిబ్బందికి అభినందనలు తెలిపారు. ఈ ముఖ్యమైన మైలురాయి విద్యార్థుల కెరీర్ వృద్ధికి మార్గం వేయడానికి మరియు ఈ ప్రాంతంలోని యువ ఇంజనీర్లను రూపొందించడానికి అవసరమైన పరిశ్రమ సంస్థ ఇంటర్‌ఫేస్‌కు మాకు సహాయపడుతుందని అన్నారు. భవిష్యత్తులో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు అందరికి ఉపాధి అవకాశాలు కల్పించాడానికి సాయ శక్తుల కృషి చేస్తానని తెలిపారు.

# యోగాతో ఆరోగ్యం పదిలం



కలసపాడు, మేజర్ న్యూస్: ప్రతి రోజూ యోగా చేయడం వలన ఆరోగ్యం పదిలంగా ఉంటుందని ఎంపిడిఓ మహబూబ్ బీ పేర్కొన్నారు. శుక్రవారంస్థానిక మండల పరిషత్ సభా భవనంలో యోగా శిక్షణను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఒత్తిడిలోకి లోను కాకుండా ఉండేందుకు ప్రతి రోజూ ఉదయం యోగా చేపట్టాలని కోరారు. ఉద్యోగులు మానసికంగా, ఉల్లాసంగా ఉండేందుకు దోహదపడుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ జీవితంలో యోగ సాధనను అలవర్చుకొని ఆయుషు పెంచుకోవాలని కోరారు. యోగా వ్యాయామాలు శారీరక, మానసిక శ్రేయస్సుకు గణనీయమైన ప్రయోజనాలు ఉంటాయాని చెప్పారు. కాబట్టి ప్రతి రోజూ సమయాన్ని కేటాయించి యోగా చేయాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధి సిబ్బంది, సచివాలయ సిబ్బంది మండల పరిషత్ సిబ్బంది పిఈటీ సిబ్బంది, పాల్గొన్నారు.

# కడప పురుషుల కేంద్ర కారాగారము తనిఖీ

కడప క్రైమ్ - మేజర్ న్యూస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశానుసారంగా, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ గౌరవ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ సి యామిని వారి సూచనల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ గౌరవ సెక్రటరీ, సీనియర్ సివిల్ జడ్జి ఎస్.బాబా ఫక్రుద్దీన్ శుక్రవారం కడప పురుషుల కేంద్ర కారాగారము, ప్రత్యేక మహిళ కారాగారాము, రాయచోటి సబ్ జైలు ప్రిజన్ లీగల్ ఎయిడ్ క్లినిక్ లను విజిట్ / తనిఖీ చేయడం జరిగినది. ఈ సందర్భంగా ఖైదీలతో మాట్లాడి వారి కేసు వివరాలను, ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు, ఉచిత న్యాయ సహాయమును సద్వినియోగం చేసుకోవాలి, మానసిక వ్యాధిగ్రస్తులైన ఖైదీలతో మాట్లాడడం జరిగినది, సకాలంలో డాక్టర్ సలహాలు తీసుకుంటూ మందులు వాడాలి, ఫిర్యాదుల పెట్టెను పరిశీలించడం జరిగినది, ప్రిజం లీగల్ ఎయిడ్ క్లినిక్ ప్రాధాన్యతను తెలియజేశారు, జైలు లోపల ఖైదీల హక్కులు, ఉచిత న్యాయ సహాయము, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సిస్టము మొదలగు అంశాలను వివరించారు. లీగల్ సర్వీసెస్ హెల్ప్ లైన్ నెంబర్




15100 పై ప్రచారం నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో పురుషుల కేంద్ర కారాగారము సూపరిండెంట్, ప్రత్యేక మహిళ కారాగారము సూపరిండెంట్, రాయచోటి సబ్ జైల్ సూపరిండెంట్, పానెల్ న్యాయవాదులు, పారా లీగల్ వాలంటరీలు మరియు ఖైదీలు పాల్గొన్నారు.

# అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి రాష్ట్ర సమావేశం

బ్రహ్మంగారిమఠం మేజర్ న్యూస్ బ్రహ్మంగారిమఠంలో స్వామి నివాస స్వగృహ వీధి వెళ్లేదారిలో విశ్వకర్మ భవన్ అన్న సత్రం నందు అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి రాష్ట్ర సమావేశం కమిటీ విస్తరణ నిర్వహిస్తున్నట్లు ఆర్గనైజర్స్ గురు స్వాములు కూర్లపల్లి రంగాచారి, డొల్లు రమణయ్య, ఎన్ సుబ్బయ్య తెలిపారు. వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి జాతీయ అధ్యక్షులు రాజు దేశ్వాండే గురు స్వామి ముఖ్యఅతిథిగా పాల్గొంటారు .నేడు శనివారం ఉదయం 9:30 నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు ఈ సమావేశం ఉంటుందని తెలిపారు. గురు స్వాములు అయ్యప్ప దీక్ష పరులు, హిందూ బంధువులు సేవా తత్వపరులు, పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా కోరుచున్నాం అన్నారు.

## జియో సెల్ టవర్ పైనుండి కింద పడి వ్యక్తి మృతి

### సంఘటన స్థలాన్ని పరిశీలించిన ఏఎస్ఐ శివ శంకర్ రెడ్డి



ఎర్రగుంట్ల రూరల్ మేజర్ న్యూస్: ఎర్రగుంట్ల మున్సిపల్ పరిధిలోని దొండపాడు వస్తాలో ఉన్న పుష్పగిరి మండ లంలో నూతనంగా నిర్మిస్తున్న జియో సెల్ టవర్ పై నుంచి ప్రమాదవశాత్తు క్రింద పడి ముద్ది శివ సాయి(27) అనే వ్యక్తి మృతి చెందిన సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది. సంఘటన స్థానాన్ని ఎర్రగుంట్ల ఏఎస్ఐ శివశంకర్ రెడ్డి పరిశీలించారు ఎర్రగుంట్ల పోలీసులు తెలిపిన వివరాల మేరకు, వేంపల్లి మండలం పరిధి లోని అలిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన ముద్ది శివ సాయి అనే వ్యక్తి జియో సెల్ టవర్లో ఉద్యోగం చేస్తూ జీవిస్తున్నాడు. రోజు మాదిరిగానే జియో సెల్ టవర్ పై పని చేస్తూ ఉండగా ప్రమాదవశాత్తు కిందపడి అక్కడి కక్కడే మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. మృతుడి బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎర్రగుంట్ల పోలీసులు తెలియజేశారు.

## సర్పంచ్ కోగటం వీరారెడ్డిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి

దువ్వూరు, మేజర్ న్యూస్ : చింతకుంట సర్పంచ్ వీరారెడ్డిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి. ఇటీవల ఆరోగ్యం బాగాలేదని హైదరాబాదులో చికిత్స పొంది ఇంటికి వచ్చిన చింతకుంట సర్పంచ్ కోగటం వీరారెడ్డిని శుక్రవారం పరామర్శించి వైద్యులు చెప్పిన మేరకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, మైదుకూరు మాజీ ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి వీరారెడ్డికీ సూచించారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ ఇరగంరెడ్డి శంకర్ రెడ్డి, వైయస్సార్ పార్టీ నాయకులు, సంఘన హరినాథ్ రెడ్డి, మైదుకూరు నియోజకవర్గ వైకాపా యూత్ అధ్యక్షులు యేమిరెడ్డి చంద్ర ఓబులరెడ్డి, గుడిపాడు ఎంపీటీసీ సభ్యులు గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, చింతకుంట ఎంపీటీసీ సభ్యులు ఖాదర్ బాషా, గుడిపాడు సర్పంచ్ రాజుపాలెం మహబూబ్ షరీఫ్, వైకాపా నాయకులు గుర్రాల రామ మునిరెడ్డి, లోమడ వీరశేఖర్ రెడ్డి, పార్థసారధి రెడ్డి,



మండల కో ఆప్షన్ సభ్యులు ఖాదర్ బాషా,గంగిరెడ్డి తదితరులు వీరారెడ్డిని పరామర్శించారు.

## ఏపీలో మారిపోయిన 11 వేల మంది టెన్త్ విద్యార్థుల మార్కులు

కడప ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ ఆంధ్ర ప్రదేశ్లో టెన్త్ ఫలితాలు ప్రస్తుతం చర్చనీయాంశంగా మారాయి. ఇప్పటివరకు మొత్తం 11 వేల పేపర్లలో మార్కులు మారినట్లు సమాచారం. రీకౌంటింగ్, రీవాల్యుయేషన్కు 66 వేల దరఖాస్తులు రావడం గమనార్హం. కాగా, 11 వేల మంది విద్యార్థులకు మార్కుల్లో తేడా రావడం ఏంటని అంతా ఆశ్చర్యపోతున్నారు. అంత హడావుడిగా టెన్త్ రిజల్ట్స్ ఎందుకు విడుదల చేశారనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.



కాగా, విద్యార్థులు, తల్లిదండ్రుల్లో ఆందోళన నెలకొంది.

## ఏపి లాసెట్ హాల్ టికెట్లు విడుదల

కడప ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ ఏపి లాసెట్ (3 సం 5 సం), పిజి లాసెట్ 2025 హాల్ టికెట్లు నేటి నుంచి వెబ్ సైట్లో డౌన్ లోడ్ చేసుకోవడానికి అందుబాటులో ఉంచారు. https://cets.apsche. ap.gov.in లింక్ ద్వారా హాల్ టికెట్లు డౌన్ లోడ్ చేసుకోవచ్చు. జూన్ 5న ఉ.9 గం.ల నుండి 10.30 వరకు రాష్ట్రవ్యాప్తంగా లాసెట్ పరీక్ష జరగనుంది.

## ఏపీ డీఎస్సీకి మొదలైన కౌండౌన్

కడప ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ ఏపీ డీఎస్సీకి సంబంధించి కౌంట్డౌన్మొదలైంది. శుక్రవారం అభ్యర్థులకు హాల్టికెట్లు అందుబాటులోకి రానున్నాయి. పరీక్షలకు సంబంధించిన పూర్తి షెడ్యూలును ఈ రోజు ప్రకటిస్తారని అభ్యర్థులు ఎదురుచూస్తున్నారు. ఏపీలో 16347 టీచర్ పోస్టుల భర్తీకి సంబంధించి ఏపీ మెగా డీఎస్సీ 2025 నోటిఫికేషన్ విడుదల చేసిన సంగతి తెలిసిం దే. అప్పటి నుంచి షెడ్యూలు ప్రకారం ముందుకుసాగుతున్నారు. ప్రభుత్వం ముందుగా ప్రకటించిన షెడ్యూలు ప్రకారం మే 30 నుంచి డౌన్లోడ్ చేసుకోవచ్చు. ఏపీ డీఎస్సీ ఆన్లైన్ పరీక్షలు జూన్ 6 నుంచి జులై 6 వరకు నిర్వహించనున్నారు. అన్ని పరీక్షలు పూర్తయిన రెండో రోజే ప్రాథమిక ఆన్సర్ కీ విడుదల చేస్తారు. ఆ తర్వాత 7రోజుల పాటు అభ్యంతరాల స్వీకరిస్తారు. అభ్యంతరాల స్వీకరణ గడువు ముగిసిన ఏడు రోజుల తర్వాత ఫైనల్ కీ విడుదల చేస్తారు. ఫైనల్కీ విడుదల చేసిన 7 రోజుల తర్వాత ఫలితాలు విడుదల చేస్తారు. పరీక్ష వాయిదా వేయాలంటూ కొందరు డీఎస్సీ అభ్యర్థులు డిమాండ్చేస్తు న్నారు. సుప్రీంకోర్టును సైతం ఆశ్రయిం చారు. ఏపీ మెగా డీఎస్సీ 2025 షెడ్యూల్ యథా విధిగా కొనసాగుతుందని సుప్రీంకోర్టు సైతం గత వారంలో స్పష్టం చేసింది. పరీక్షల వాయిదా దాదాపు లేనట్లేనని స్పష్టమవుతోంది.

## వీరబ్రహ్మేంద్ర స్వామిని దర్శించుకున్న వైజాగ్ ఇంటిలిజెన్స్ ఎస్పీ




బ్రహ్మంగారిమఠం మేజర్ న్యూస్ ప్రముఖ పుణ్యక్షేత్రమైన బ్రహ్మంగారి మఠం లోని జగద్గురువు శ్రీమద్విరాట్ పోతులూరి శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామిని శుక్రవారం వైజాగ్ ఇంటిలిజెంట్ ఎస్పీ ఈశ్వర రాజు దర్శించుకున్నారు. వీరికి మఠం మేనేజర్ ఈశ్వరయ్య ఆచారి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదలను అందజేశారు. స్థానిక ఏఎస్ఐ గుర్రప్ప దగ్గర ఉండి ప్రత్యేక ఏర్పాట్లు నిర్వహించారు.

## నేడు చలో సీద్దేశ్వరం రైతు

### బహిరంగసభ జయప్రదంలో భాగస్వాములవండి.

### రైతు సేవా సమితి జిల్లా అధ్యక్షులు ఏవి రమణ

దువ్వూరు, మేజర్ న్యూస్ : దువ్వూరు మండల రైతులు, రైతు కూలీలు నేడు చలో సిద్దేశ్వరం పేరుతో రాయలసీమ రైతాంగం ఎదుర్కొం టున్న రైతుసమస్యల పరిష్కారం కోరుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు రైతు నిరసనను తెలిపే విధంగా రాజకీయాలకతీతంగా రాయలసీమ సాగునీటి సమితి ఆధ్వర్యంలో బొజ్జ దశరథ రామ్ రెడ్డి గారి నాయకత్వాన గత నెల రోజులుగా రాయలసీమలో జరుగుతున్న రైతు ఉద్యమంలో భాగస్వామ్యంగా కడప జిల్లాలో రైతు సేవా సమితి కడప జిల్లా అధ్యక్షుడు ఏవి. రమణ ఆధ్వర్యంలో ఈనెల 1వ తేదీ నుండి కడప జిల్లాలోని పలు గ్రామాలలో పలు పట్టణాలలో రైతులకు చలో సిద్దేశ్వరం కార్యక్రమ వివరాలను రాయలసీమ రైతుల ఎదుర్కొంటున్న సమస్యలను తెలియజేస్తూ కార్యక్రమాలు నిర్వహిస్తున్నది, అందులో భాగంగా శుక్రవారం రైతు సేవా సమితి దువ్వూరు మండల శాఖ అధ్యక్షుడు అర్థాకుల కృష్ణయ్య ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో రైతు సేవా సమితి జిల్లా అధ్యక్షుడు ఏవి.రమణ పాల్గొన్నారు.నేడు శనివారం చలో సిద్దేశ్వరం రైతు బహిరంగ సభలో భాగస్వాము లవ్వకపోతే ఏపీ అంటే అమరావతి,పోలవరం అనే ది జరుగుతుందని.ఇప్పటికే రాష్ట్రాన్ని పాలించేది రాయలసీమ నాయకులైన గత పాలకులంతా తెలంగాణతో ఉమ్మడి రాష్ట్రం గా ఉన్నప్పుడు రాజధాని హైదరాబాదు దాని చుట్టుపక్కల ప్రాంతాల అభివృద్ధికి నిధులు కేటాయించి రాయలసీమ వెనుకబాటు గురయ్యే విధంగా వ్యవహరించిందని ప్రస్తుతం విడిపోయిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రాయలసీమ భూభాగం 42 శాతం ఉన్నా కూడా నిధులన్నీ అమరావతి, పోలవరం దాన్ని చుట్టుపక్కల పట్టణాలకే కేటాయిస్తూ రాయలసీమకు మరింత అన్యాయం చేస్తున్నారని ఇప్పటికైనా రాయలసీమ



రైతులు, రైతు శ్రేయోభిలాషులు రాజకీయాలకు అతీతంగా ఐక్యమై రాయలసీమలోని పెండింగ్ లో ఉన్నసాగునీటి ప్రాజెక్టులను, నూతన ప్రాజెక్టుల కోసం ఉద్యమించకపోతే భవిష్యత్తులో రాయలసీమలో రైతు జీవనమే కష్టం అవుతుందని రమణ అన్నారు. కావున చలో సిద్దేశ్వరంలో భాగస్వాములై సభ జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సేవా సమితి మైదుకూరు నియోజకవర్గ నాయకుడు కే రామ్మోహన్, దువ్వూరు మండల రైతులు రుగ్మదారెడ్డి, భాస్కర్, మహేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఏపీలోని ప్రైవేట్ స్కూళ్ల గుర్తింపు గడువు పదేళ్లకు పెంపు



కడప ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ ఏపీ రాష్ట్రం లోని ప్రైవేట్ స్కూళ్ల గుర్తింపు గడువును పదేళ్లకు (గతంలో 8 ఏళ్లు) పెంచుతూ విద్యాశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. అలాగే ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించలేదని ఏటా ఏప్రిల్ నెలాఖరుకల్లా విద్యా సంస్థలు అఫిడవిట్ ను విద్యాశాఖకు సమర్పించాలని ఆదేశించింది. లేదంటే వెంటనే ఆ పాఠశాలల గుర్తింపును రద్దు చేస్తామని పేర్కొంది. కాగా ప్రైవేట్ స్కూళ్ల గుర్తింపును పదేళ్లకు పెంచుతామని గతంలో లోకేశ్ హామీ ఇవ్వగా ఇప్పుడు ఆ హామీను నెరవేర్చారు.

## వీరబ్రహ్మేంద్ర పార్క్ నందు యోగ ట్రైన్లకి ట్రైనింగ్ ప్రోగ్రాం



బ్రహ్మంగారిమఠం మేజర్ న్యూస్ బ్రహ్మం గారిమఠంలో స్థానిక వీర బ్రహ్మేంద్ర పార్క్ నందు ధ్యానమందిరంలో 11వ అంతర్జాతీయ" యోగాంధ్ర" కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా సచివాలయ సిబ్బందికి యోగామాస్టర్ ట్రైనర్ పత్తి సురేష్ ఆయుష్ డాక్టర్ పల్లా మహేష్, మండల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డి.మల్లి కార్జున రావు, ఇన్చార్జి విస్తరణ అధికారి సురేష్ బాబు ఆధ్వర్యంలో ట్రైనర్స్కి యోగా ట్రైనింగ్ ప్రోగ్రామ్ ఇవ్వడం జరిగింది. ఈ ట్రైనింగ్ ప్రోగ్రామ్ నందు యోగాసనాలపై అవగాహన కల్పించడం జరిగింది. సచివాల య సిబ్బంది వారి సచివాలయ పరిధిలో గ్రామాల్లో యోగాంధ్రలో భాగంగా యోగపై అవగాహన కల్పించడం జరుగుతుంది యోగపై అవగాహన కొరకు ప్రతి ఒక్కరూ గ్రామాలలో పాల్గొన వలసిందిగా కోరుతున్నాము ట్రైనింగ్ ప్రోగ్రా మ్ నందు పంచాయతీ కార్యదర్శులు సచి వా లయ సిబ్బంది, మెడికల్ సిబ్బంది, హౌసింగ్ డిపార్ట్మెంట్, ఎస్ హెచ్ జి సభ్యులు, ఉపాధి హామీ సభ్యులు పాల్గొన్నారు.

# పోస్టర్ విడుదల

## జూన్ 2న మండల కార్యాలయం వద్ద ధర్నా




ఎర్రగుంట్ల రూరల్ మేజర్ న్యూస్ ఎర్రగుంట్ల పట్టణ కేంద్రంలో సిపిఐ కార్యాలయంలో సిపి ఆధ్వర్యంలో జూన్ రెండో తేదీన చేస్తున్న ధర్నాకు సంబంధించి పోస్టర్ ను శుక్రవారం భారత కమ్యూనిస్టు పార్టీ ఎర్రగుంట్ల మండల కార్యదర్శి శరత్‌కుమార్ ఆవిష్కరించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన వాగ్దానం మేరకు పట్టణ ప్రాంతాలలో 2 సెంట్లు,గ్రామీణ ప్రాంతాలలో 3 సెంట్లు ఇంటి స్థలాలు, ఇంటి నిర్మాణానికి 5 లక్షలు, సూపర్ 6 హామీలు అమలు చేయాలని సంబంధించిన గోడపత్రికలను విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల సమితి సభ్యులు మల్లికార్జున, శీను, మహేష్, బహదూర్, నిరంజన్ పాల్గొన్నారు.

# టిడిపి తోరణాలు తొలగించిన వారిని కఠినంగా శిక్షించాలి

## పులివెందుల ఇంచార్జ్ బీటెక్ రవి హాట్ కామెంట్స్



పులివెందుల మేజర్ న్యూస్ పులివెందుల రింగురోడ్డు చుట్టూ వైఎస్ఆర్ విగ్రహాలు అమర్చారు. ఎక్కడ కూడా వైయస్సార్ విగ్రహానికి తగిలే విధంగా మా తోరణాలు కట్టలేదు, టిడిపి తోరణాలు తొలగించిన వారిని వారిని కఠినంగా శిక్షించాలని బిటెక్ రవి పేర్కొన్నారు. ఈ సందర్భంగా పులివెందుల పార్నపల్లి రింగ్ రోడ్డు వైఎస్సార్ విగ్రహం వద్ద పత్రిక ముఖంగా వారు మాట్లాడుతూ నిజమైన వైయస్సార్ అభిమానులు ఒక్కసారి ఆలోచించాలన్నారు. వైయస్ విజయమ్మపై కేసు నమోదు చేయించిన వారెవరు ఆలోచించాలన్నారు. న్యాయబద్ధంగా షర్మిరాకు రావాల్సిన ఆస్తిని రాకుండా చేసింది ఎవరు, రాజశేఖర్ రెడ్డి రాముడైతే లక్ష్మడులాగా పనిచేసిన వ్యక్తి వైఎస్ వివేకానంద రెడ్డి, వైయస్ వివేకానంద రెడ్డిని హత్య చేసిన కేసులో అభియోగాలు ఎవరు ఎదుర్కొంటున్నారు. వైయస్ రాజశేఖర్ రెడ్డిని అడ్డం పెట్టుకుని రాజకీయాలు చేస్తున్నారు. మహానాడు కార్యక్రమంలో మూడు రోజులు ఏ ఏ కార్యక్రమాలు జరుగుతాయో తెలియకుండా ఎంపీ విమర్శించాడు, కడప స్టీల్ ప్లాంట్ ను పది రోజుల్లో ఏర్పాటు చేస్తాం,కడప జిల్లాకు నీటిని ఇచ్చేందుకు గోదావరి పెన్నా నీటిని అనుసంధాన, పర్యాటక కేంద్రమైన గండికోటలో శ్రీకృష్ణదేవరాయ విగ్రహాన్ని ఏర్పాటు, కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పుడు నుంచి ఎవరి పైన అయినా కక్ష సాధింపు చర్యలు మేము చేశామని నిరూపించగలరా, పోలీసులను అడ్డం పెట్టుకుని రాజకీయాలు చేసింది వైసీపీ నాయకులే,గ^తంలో కడప నుండి వస్తున్న నన్ను అరెస్ట్ చేసి ప్రైవేట్ వ్యక్తులకు అప్పజెప్పిన వారు మీరు కాదా,పోలీసులను అడ్డుపెట్టుకొని కాదా సీబీఐ అధికారుల నుంచి తప్పించుకున్నది, అవినాష్ రెడ్డి తల్లిని సైతం అడ్డుపెట్టుకొని సిబిఐకి దొరకకుండా తప్పించుకుంది నువ్వు కాదా అవినాష్ రెడ్డి, ప్రస్తుతం పులివెందుల నియోజకవర్గంలో వైసీపీ మాటలు నమ్మే రోజులు పోయాయని తెలుగు దేశం అభివృద్ధిని ప్రజలు స్వీకరిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో టిడిపి మాజీ పట్టణ అధ్యక్షుడు బ్రాహ్మణపల్లి వెంకటరామిరెడ్డి, హజ్ కమిటీ డైరెక్టర్ షేక్ మహబూబ్ బాషా, ఆ క్కుల గారి విజయ్ కుమార్, నల్ల గారు భాస్కర్ రెడ్డి, కాసిం వలి టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# నేటి నుంచి పెన్షన్ పంపిణీ

## యర్రగుంట్ల మున్సిపల్ కమీషనర్ శేషఫణి



ఎర్రగుంట్ల రూరల్ మేజర్‌న్యూస్: యర్రగుంట్ల మునిసిపాలిటీ పరిధిలో ఉన్నటువంటి వృద్ధాప్య, వితంతు, వికలాంగ, ఒంటరి మహిళలతో పాటు వివిధ రకాల పెన్షన్లు ప్రభుత్వం వారి ఉత్తర్వుల మేరకు జూన్ నెలకు సంబందించి జూన్ 1 వ తేది ఆదివారము శెలవు దినము అయినందున 31వ తేదీన అనగా శనివారం నుంచి ఉదయం సచివాలయ సిబ్బంది ద్వారా పెన్షన్లు పంపిణీ చేయడం జరుగుతుందని యర్రగుంట్ల మున్సపల్ కమిషనర్ శేషఫణి తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ పెన్షన్ దారులందరూ ఇంటి వద్దనే అందు బాటులో ఉండి ఉదయం 06.30 గంటల నుండి పెన్షన్ పొందవలసినదిగా సూచించారు. పెన్షన్ దారులు ఎవ్వరూ సచివాల యం దగ్గరకు గానీ, మరి ఏ ఇతర ఆఫీసుల వద్దకు కానీ వెళ్ళవలసిన అవసరం లేదన్నారు. సచివాలయ సిబ్బంది ఇళ్ల వద్దకు వచ్చ్ పెన్షన్ ఇస్తారన్నారు. ఎర్రగుంట్ల మున్సిపల్ పరిధిలో 3576 పెన్షన్లు ఉండగా వారందరికీ రూ.1.56 కోట్లు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. పెన్షన్ దారులు అందరు ఈ విషయాన్ని గమనించగలరని ఆయన కోరారు.

# తల్లిదండ్రులను నిలువునా మోసం చేస్తున్న కార్పొరేట్ మాఫియా

## ఆర్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డిఎం ఓబులేసు యాదవ



కడప ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ విద్యను వ్యాపారం చేసిన ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు అనుమతి లేకుండా అక్రమ అడ్మిషన్ చేస్తున్న యాజమాన్యాలకి అమ్ముడుపోయిన విద్యాశాఖ అధికారులు ప్రభుత్వ నిబంధనలను తుంగలోకి తొక్కిన కార్పొరేట్ విద్యాసంస్థలు పాఠశాల పేరుతో ముద్రించిన పాఠ్యపుస్తకాల అమ్మకానికి పెట్టిన ప్రైవేట్ కార్పొరేట్ యాజమాన్యం పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు ఉన్నత విద్యను దూరం చేస్తున్న కార్పొరేట్ యాజమాన్యం విద్యా సంవత్సరం ప్రారంభం కాకమునపే అడ్మిషన్స్ ఫుల్ అయ్యాయని చెప్పడం విదురం ఫీజు నియంత్రణ చేయడంలో విద్యాశాఖ అధికారులు విఫలం అడ్మిషన్ కోసం డొనేషన్లు 3500 నుంచి 6000 వరకు వసూలు చేస్తున్నారన్నారు. ఎల్కేజీ విద్యార్థికి 31,000 ఫీజా విద్యార్థి తల్లిదండ్రుల రక్తాన్ని ఫీజుల రూపంలో జలగల్ల పిలుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బాత్రూంలను తలపించే తరగతి గదులు ఉన్న పర్మిషన్ల అర్హత లేని ఉపాధ్యాయులతో నాణ్యమైన విద్య అందడం సాధ్యమా ఫీజు స్ట్రక్చర్ ను నోటీసు బోర్డులో డిస్ప్లే చేయాలి యూనిఫామ్స్, బుక్స్, ఇతర మెటీరియల్స్ విద్యాసంస్థలోనే అమ్మకానికి పెట్టిన పట్టీ పట్టనట్లు వ్యవహరిస్తున్న విద్యాశాఖ అధికారులు ప్రభుత్వ నిబంధనలు పాటించని విద్యాసంస్థలు గుర్తింపు రద్దు చేయాలి 25 శాతం ఉచిత నిర్బంధ విద్యను ప్రతి పాఠశాలలో అమలు చేయాలి ఒక్క పాఠశాలకు కూడా ప్లే గ్రౌండ్ లేదు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ దళిత మిత్ర సంఘం రాష్ట్ర అధ్యక్షులు కైపు రామాంజనేయులు, ఆర్ ఎస్ ఎఫ్ జిల్లా పప్పు శెట్టిరెడ్డి సాయి, నాయకులు పత్తి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు

# సిఐటియు 55వ ఆవిర్భావ దినోత్సవం



కడప ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ సిఐటియు ఆవిర్భావ సందర్భంగా కడప పాత బస్టాండు ఎన్జీవో ఆటో స్టాండ్ వద్ద సిఐటియు జెండాను ఆవిష్కరించిన సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి బి మనోహర్ మాట్లాడుతూ సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ సిఐటియు మే 30 1970 సంవత్సరంలో కలకత్తా నగరంలో" ఐక్యత బిపోరాటం" అనే నినాదంతో ఆవిర్భవించడం జరిగిందని ఇప్పటికీ 54సంవత్సరాలు పూర్తిచేసుకుని 55వ సంవత్సరంలోకి సిఐటియు అడుగు పెట్టిందన్నారు. 54 సంవత్సరాల పాటు కార్మికుల హక్కుల కోసం కార్మికుల శ్రేయస్సు కోసం రాజీలేని పోరాటాలు ఎన్నో దేశవ్యాప్తంగా చేశారన్నారు . దేశంలో ఏ కార్మికుడికి సమస్య వచ్చినా సిఐటియు అగ్రభాగాన నిలబడిందన్నారు. ఇప్పుడు అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్మికులను బానిసలుగా చేసే దానికోసం నాలుగు లేబర్ కోడ్స్ ను తీసుకొచ్చిందన్నారు . 29 లేబర్ చట్టాలను కుదించి 4 లేబర్ కోడ్స్ గా మార్చి కార్మికుల పైన మరింత పని భారం మోపే దానికోసం కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ,రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందన్నారు .కార్మికులకు సిఐటియు ఎర్రజెండా ఎప్పటికీ కార్మికులకు అండగా ఉంటుందన్నారు .లేబర్ కోడ్స్ రద్దు అయ్యే వరకు రాజీలేని పోరాటం చేస్తామన్నారు. జులై 9 వ తారీఖున దేశవ్యాప్తంగా అన్ని కార్మిక సంఘాలను కలుపుకొని సమ్మె చేస్తున్నామన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్మికులను మతం పేరుతో విభజిస్తుందన్నారు. కార్మికులు, కర్షకులు, రైతులు ఐక్యమైతే భారతదేశంలో బిజెపి నామరూపం లేకుండా పోతుందనే భయంతో ఈ విధంగా కార్మికుల మధ్య ఐక్యత లేకుండా చేస్తున్నారని తెలిపారు. కార్మికులు ఎప్పటికైనా ఐక్యం కాక తప్పదన్నారు., లేబర్ కోడ్స్ తిప్పి కొడతామని తెలియజేశారు.

# విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతోన్న కూటమి ప్రభుత్వం

## కడప జిల్లా వైఎస్ఆర్సిపి విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శి రుద్రసేన రెడ్డి




ఎర్రగుంట్ల రూరల్ మేజర్ న్యూస్: ప్రస్తుతం రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో చలగాటమాడుతుందని వైఎస్ఆర్సిపి విద్యార్థి విభాగము జిల్లా ప్రధాన కార్యదర్శి రుద్రసేనా రెడ్డి తెలిపారు ఆయన ఎర్రగుంట్ల పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ సీఎం జగన్ హయాంలో ఒకే సారి రికార్డ్ స్థాయిలో సుమారు 1.30 లక్షల సచివాలయ ఉద్యోగుల పరీక్షలు నిర్వహించారు. తన పాలనలో ఐదేళ్లపాటు ఏ పరీక్షల్లో కూడా.. పేపర్ లీక్‌లు వంటివి జరిగిన సందర్భాలు లేకుండా సమర్ధవంతంగా నడిపారు. ఇప్పుడు కూటమి పాలనలో అనేక సందర్భాల్లో ప్రశ్న పత్రాలు వాట్సాప్‌లో దర్శనం ఇచ్చాయి తాజాగా 10వ తరగతి పరీక్ష ఫలితాల్లో 11 వేల మందికి సంబంధించిన మార్కులు. ఇంటర్మీడియట్‌కి సంభంచిన మార్కులు తారుమారు అయ్యాయి ఇది కూటమి ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనం కుటమి ప్రభుత్వం చేసిన ఈ తప్పిదం వల్ల ఎంత మంది స్టూడెంట్స్ లైఫ్ ఎఫెక్ట్ అయ్యి అని ప్రభుత్వ పెద్దలు ఆలోచించాలి విద్యార్థుల న్యాయాన్ని చేయాల్సిన అవసరం ఉంది. విద్యార్థి సమస్యలపై విద్యార్థుల హక్కుల కోసం పోరాటానికి మా వైఎస్ఆర్సిపి విద్యార్థి ఫెడరేషన్ ఎప్పుడు ముందు వరుసలో ఉంటుంది ఇంకో సారి ఇలాంటివి రిపీట్ ఐతే ఎలాంటి ఆందోళనలు చెయ్యడానికి అయినా సిద్దంగా ఉన్నాం.

# మహానాడు విజయవంతం చేసిన ప్రజలకు ధన్యవాదాలు

## ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి




ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: కడప నగర సమీపంలో కమలా పురం నియోజకవర్గం పబ్బాపురం గ్రామంలో మూడు రోజుల పాటు జరిగిన ఎహానాడు కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేసిన ప్రొద్దుటూరు నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల ఒడ్డి ‌న్యవాదాలు తెలిపారు. శుక్రవారం స్థానిక నెహ్రూ రోడ్డు లోని టిడిపి కార్యాలయంలో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ తొలి సారిగా కడప జిల్లాలో జరిగిన మహానాడు కార్యక్రమం నిర్వహించే అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్, మంత్రివర్గానికి ఆయన ముందుగా కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా మహానాడు విజయవంతం అయ్యేందుకు కృషి చేసిన టిడిపి కడప పార్లమెంట్ అధ్యక్షుడు ఆర్.శ్రీనివాసులరెడ్డి, ఉమ్మడి కడప జిల్లా ఎమ్మెల్యేలు, ఇంచార్జ్ లను సీఎం చంద్రబాబు నాయుడు అభినందించారని గుర్తు చేశారు. 3 రోజుల పాటు సభకు ప్రతినిధులు, టిడిపి శ్రేణులు, స్వచ్ఛందంగా ప్రజలు విచ్చేయడంతో విజయవంతమైందని, ప్రొద్దుటూరు నియోజక వర్గం నుండి కూడా భారీ స్థాయిలో ప్రజలు చివరి రోజు బహిరంగ సభలో పాల్గొన్నారని, వారందరికీ పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు. కూటమి ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని, కడప జిల్లా యువతకు ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి అవకాశాలు కల్పించే కడప ఉక్కు పరిశ్రమ విషయమై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు త్వరలోనే పనులు ప్రారంభిస్తానని మహానాడు సభా వేదికపై నుండి ప్రకటన చేయడం శుభపరిణామమన్నారు. అదే విధంగా నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ఆయన దృష్టికి తీసికొని వెళ్లగా సానుకూలంగా స్పందించారని వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ధనిరెడ్డి రామచంద్రారెడ్డి, గురివిరెడ్డి, కుతుబుద్దీన్, మహమ్మద్ గౌస్ తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబుకు నాగలి బహూకరణ

## మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ సుధాకర్ రెడ్డి



రాజుపాళెం,మేజర్ న్యూస్: రైతు బాంధవుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి కొర్రపాడు గ్రామా నికి చెందిన మైదుకూరు డివిజన్ మాజీ ఆత్మకమిటీ చైర్మన్ ధనిరెడ్డి సుధాకర్ రెడ్డి నాగలిని బహుకరిం చారు కడప పబ్బాపురం టిడిపి మహానాడు బహిరంగ సభలో ప్రొద్దుటూరు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి ఆధ్వర్యంలో ముఖ్య మంత్రిని కలిసి నాగలిని అందజేశారు రైతులు సాగు చేసుకుంటున్న పంట భూము లను చుక్కల భూమిగా 22 ఏలో చేర్చారని ఆ జాబితా నుండి ఆ భూము లను తొలగించి రైతులకు ప్రయోజనం చేకూర్చా లని సీఎంకు తెలియజేసినట్లు సుధాకర్ రెడ్డి తెలిపారు

# మహానాడులో డిజిటల్ రికార్డ్! ...

## మూడు రోజుల్లో పదివేలకుపైగా రిజిస్ట్రేషన్లు... స్టాల్‌కు క్యూ కట్టిన నేతలు, కార్యకర్తలు

## ఫేక్ ప్రచారాన్ని తిప్పికొట్టే ఆయుధంగా ఆర్మీ



కడప ప్రతినిధి – మేజర్ న్యూస్ తెలుగుదేశం పార్టీ చరిత్రలో తొలిసారిగా మహానాడు నిర్వహించిన కడప జిల్లా సరికొత్త రికార్డుకు వేదికగా మారింది. టీడీపీ గత మహానాడులకు భిన్నంగా ఈసారి ఏఐ, డిజిటల్ టెక్నాలజీలను విస్తృతంగా వినియోగించింది. పార్టీ అధినేత చంద్రబాబు అడుగు జాడల్లో పార్టీ నేతలు, కార్యకర్తలు సైతం సాంకేతికతను అందిపుచ్చుకుంటున్నారు. అందులో భాగంగా కడపలో జరుగుతున్న మహానాడు డిజిటల్ టెక్నాలజీని సమర్థంగా ఉపయోగించింది. పార్టీలోని అన్ని విభాగాలను డిజిటల్ పరంగా ముందుకు తీసుకెళ్లే చర్యలు ప్రారంభించింది. అందులో భాగంగా మహానాడులో ప్రత్యేకంగా డిజిటల్ డెస్క్‌ను ఏర్పాటు చేసింది. టీడీపీపై జరిగే దుష్ప్రచారాన్ని సామాజిక మాధ్యమాల్లో తిప్పికొట్టడంతోపాటు, అసలైన వాస్తవాలను నెటిజన్ల ముందుంచే కార్యక్రమాన్ని వీరు నిర్వర్తించనున్నారు. అందుకోసం పార్టీ వినూత్నంగా ఏర్పాటు చేసిన స్టాల్ రిజిస్ట్రేషన్లతో కిక్కిరిసిపోయింది. పార్టీ స్టాల్ వద్ద ఏర్పాటు చేసిన క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి పలువురు చేరగా, మరికొందరు క్యూఆర్ కోడ్‌ను ఫొటో తీసి స్టేటస్‌గా, వారి సన్నిహితులకు, టీడీపీ కార్యకర్తలకు షేర్ చేశారు. మహానాడులో ఏర్పాటు చేసిన స్టా ద్వారా కేవలం రెండు రోజుల్లో పదివేల మందికిపైగా రిజిస్ట్రేషన్లు చేసుకుని రికార్డును నెలకొల్పింది.

**టీడీపీ డిజిటల్ వారియర్స్**

రోజురోజుకూ వినూత్నమైన ఆలోచనలతో ప్రజల్లోకి వెళ్తున్న తెలుగుదేశం పార్టీ ఇటీవల డిజిటల్ విభాగాలపై దృష్టి పెట్టింది. ప్రధానంగా తెలుగుదేశం పార్టీని, ప్రభుత్వాన్ని సోషల్ మీడియాలో టార్గెట్ చేస్తూ, ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న ఫేక్ వీడియోలు, పోస్టులను సమర్థంగా తిప్పికొట్టడం కోసం 'డిజిటల్ వారియర్స్'ను రంగంలోకి దించింది. ప్రపంచంలోనే తొలిసారిగా ఓ రాజకీయ పార్టీ ఇలా డిజిటర్ వారియర్స్ సేవలను ఉపయోగించుకోబోంది. వదంతులు, ఫేక్ న్యూస్‌కు సంబంధించిన నిజానిజాలను ప్రజలకు తెలియజేసేందుకు ఈ వారియర్స్ పని చేయబోతున్నారు. అంతేకాకుండా, సరైన సమాచారాన్ని కూడా వీరు సేకరిస్తారు.

**ఫేక్‌కు చెక్.. ఫ్యాక్ట్‌కు వర్క్ సోషల్ మీడియా**

ప్రస్తుత రోజుల్లో విపరీతంగా పెరిగిపోయిన డిజిటల్ నేరాలు, ఫేక్ సమాచారాన్ని అరికట్టడానికి వారియర్లు అవసరం. అందుకే డిజిటల్ వారియర్లను టీడీపీ రంగంలోకి దించింది. ఏఐ సహాయంతో ఎన్నో రకాల ఫేక్ వీడియోలను క్రియేట్ చేసి సోషల్ మీడియాలో షేర్ చేసి కొంతమంది వ్యక్తులు పైశాచికానందం పొందుతున్నారు. ఇలాంటివాటిని ఎదుర్కొని, నిజమైన సమాచారం, విశ్వసనీయమైన డేటాను ప్రజలకు అర్థవంతంగా అందించడమే ఈ వారియర్లు చేసే ముఖ్యమైన పని. 'డిజిటల్ వారియర్స్' రిజిస్ట్రేషన్లకోసం తెలుగుదేశం పార్టీ.. మహానాడును వేదికగా చేసుకుంది. సోషల్ మీడియాలో నిరంతరం యాక్టివ్‌గా ఉండే పార్టీ కార్యకర్తలు, ప్రజలను పార్టీకి అనుసంధానం చేస్తూ 'డిజిటల్ వారియర్స్'గా రిజిస్టర్ చేసుకుంది. ఇందుకోసం ప్రత్యక టీం మహానాడులో పనిచేసింది. ఆసక్తి గలవారిని వారియర్లుగా రిజిస్టర్ చేసింది ఈ టీం. మహానాడు తొలి రెండు రోజుల్లో మొత్తం 10,000 మందికి పైగా రిజిస్ట్రేషన్లు పూర్తి చేసి, ఇలాంటి సత్తా తెలుగుదేశం పార్టీకే ఉందని నిరూపించింది. అలాగే టీడీపీ కార్యకర్తలు, డిజిటల్ సైన్యం ఈ వెబ్‌సైట్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని సూచించారు. మరోవైపు మన టీడీపీ యాప్ డౌన్లోడ్లపైనా దృష్టి సారించారు టీడీపీ నేతలు. ఇప్పటికే పది లక్షల డౌన్లోడ్లు ఉన్న యాప్‌ను మరింత మందికి చేరువ చేయడంతోపాటు, యాక్టివ్ యూజర్లకు బహుమతులనూ అందించారు. మొత్తంగా ఈ మహానాడు టీడీపీని డిజిటల్‌గానూ ప్రత్యేకంగా నిలిపింది.

# మంత్రి సవితకు ఘన సన్మానం

## మహానాడు విజయానికి కృషి చేసిన కార్యకర్తకు ధన్యవాదాలు

## టిడిపి రాష్ట్ర పోలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి



కడప రూరల్ మేజర్ న్యూస్:

దిగ్వి జయంగా మహానాడు ముగిసిన సందర్భంగా ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే రెడ్డప్ప గారి మాధవి, రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యుడు, కడప జిల్లా అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి ద్వారకా నగర్‌లోని వారి నివాసంలో శుక్రవారం జిల్లా ఇంచార్జ్ మంత్రి సవితకు దుశ్యాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోనే కని, విని, ఎరుగని రీతిలో మహానాడు కార్యక్రమం దిగ్విజయంగా కొనసాగిందని సంతోషాన్ని వ్యక్తపరిచారు. 43 సంవత్సరాల తరువాత మొదటిసారిగా కడపలో జరిగిన మహానాడు విజయవంతం చేసినందుకు ప్రతి కార్యకర్తకు, అభిమానులకు, ప్రజలకు ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పుష్పగిరి విశిష్టతను మంత్రికి వివరించిన భారవి




కడపటౌన్ మేజర్ న్యూస్: ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఆర్థికశాఖ, వాణిజ్య పన్నులు, ప్రణాళిక, అసెంబ్లీ వ్యవహారాల మంత్రి పయ్యా వుల కేశవ్‌ను శుక్రవారం శ్రీ పుష్పగిరి తీర్థ క్షేత్ర ధర్మ పరిరక్షణ సమితి కడప, వ్యవస్థాపక అధ్యక్షులు భారవి మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగిరి దక్షిణ కాశి విశిష్టతను, ప్రతి పౌర్ణమి గిరి ప్రదక్షిణ కార్యక్రమాన్ని వివరించారు .గిరి ప్రదక్షిణలో పాల్గొనాలని మంత్రిని ఆహ్వానించారు. అంతేకాకుండా ప్రసాద్ పథకం ద్వారా క్షేత్ర అభివృద్ధి కి కృషి చేయాలని కోరారు.మౌలిక వసతులు కల్పన వల్ల పర్యాటకం, ఆధ్యాత్మిక అభివృద్ధి తద్వారా ఎంతో మందికి ఉపాధి అవకాశాలు కలుగుతాయని వివరించారు. ఈ విజ్ఞప్తి పై వారు సానుకూలంగా స్పందిస్తూ పుష్పగిరి అభివృద్ధి అంశాన్ని ప్రత్యేకంగా పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు

# బహిరంగసభవిజయవంతం

## మాజీ జెడ్పిటిసి సభ్యులు మహేశ్వర రెడ్డి



రాజుపాళెం,మేజర్ న్యూస్: తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా కడప పబ్బాపురం లో నిర్వహించిన మహానాడు బహిరంగ సభను విజయవంతం చేసిన పార్టీ నాయకులు,కార్యకర్తలు అభిమానులు ప్రజలకు మాజీ జెడ్పిటిసి సభ్యులు తోట మహేశ్వర రెడ్డి శుక్రవారం ధన్యవాదాలు తెలిపారు రాజుపాళెం మండలంలోని ప్రతి గ్రామం నుంచి ప్రొద్దుటూరు శాసనసభ్యులు నంద్యాల వరదరాజుల రెడ్డి టిడిపి రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి పిలుపుమేరకు భారీ ఎత్తున జనం మహానాడు బహిరంగ సభకు హాజరు కావడం జరిగింది అన్నారు మండలం నుంచి పెద్ద ఎత్తున టిడిపి నాయకులు కార్యకర్తలు పార్టీ అభిమానులు మహిళలు ప్రజలు వేలాదిగా బహిరంగ సభకు తరలి వచ్చారన్నారు మహానాడుబహిరంగ సభను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు

# ఉచిత స్పోకెన్ ఇంగ్లీష్ వేసవికాల శిక్షణ శిబిరం ముగింపు సమావేశం




**కలసపాడు, మేజర్‌న్యూస్:** కలసపాడు మండలంలో మే 5వ తేదీ నుండి 31వ తేదీ వరకు విద్యార్థిని విద్యార్థులకు ఉచిత స్పోకెన్ ఇంగ్లీష్ శిక్షణ శిబిరాన్ని కొత్తపల్లి మనోహర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సుధీర ప్రాంతం నుండి వచ్చిన విద్యార్థిని విద్యార్థులకు చక్కటి భోజనమస్తుతో పాటు వారికి విద్య యందును బుద్ధి యందును ఆటలతో పాటలతో మానసిక ఉల్లాసాన్ని అందించుటకు వివిధ ప్రాంతాల నుండి తర్ఫీదు పొందిన సెమినరీ బ్రదర్స్ తో మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులతో పిల్లలకు ప్రత్యేక మోటివేషన్ క్లాసులను ఏర్పాటు చేశారు. తద్వారా పిల్లలు వేసవికాలంలో సమయాన్ని వృధా చేసుకోకుండా చక్కటి విలువలతో కూడిన విద్యను అందించుటకు వచ్చిన వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే 7వ తేదీ నుండి 30 తేదీ వరకు చిన్నారి విద్యార్థులకు మధ్యాహ్న భోజన వసతి స్పాన్సర్ ఇచ్చిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు విచారణ గురువు ఫాదర్ మనోహర్ తెలిపారు. సమ్మర్ క్యాంపు ముగింపు రోజున విద్యార్థుల ఆత్మీయ విందుకు సహాయం చేసిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక సన్మానం ఉంటుందని తెలిపారు. కనుక ప్రతి ఒక్కరు చివరి రోజున వచ్చి సమ్మర్ క్యాంపు ముగింపు సమావేశంలో పాల్గొనాలని తెలిపారు.

## జూన్ 8న కవి సమ్మేళనానికి జింకాకు ఆహ్వానం

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** ఆంధ్ర సారస్వత పరిషత్ అధ్యక్షులు గజల్ శ్రీనివాస్, రాష్ట్ర సమన్వయకర్త కేసిరాజు రాం ప్రసాద్, కడపజిల్లా సంచాలకులు రామమోహన్ ఆధ్వర్యంలో జూన్ 8వ తేదీన 500మంది కవులతో శ్రీ అచలానంద ఆశ్రమం తోట్లపల్లి బ్రహ్మంగారిమఠం వేదిక వద్ద నిర్వహిస్తున్న కవి సమ్మేళనంలో పాల్గొనవలసినదిగా జిల్లా రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి జింకా సుబ్రహ్మణ్యం కు నిర్వాహకులు ఆహ్వానం పంపారని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర నలుమూలల నుండి కవులు ఈ కార్యక్రమంలో పాల్గొని తెలుగు భాష ఔన్నత్యాన్ని చాటాలని పిలుపునిచ్చారు.

## మహానాడు విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదములు



బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్ : తెలుగుదేశం పార్టీ మహా పండుగ మొట్టమొదటిసారి కడప జిల్లాలో నిర్వహించిన మహానాడు మూడు రోజుల కార్యక్రమానికి మైదుకూరు నియోజకవర్గం శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ ఆదేశాల మేరకు బ్రహ్మంగారి మఠం మండల వ్యాప్తంగా తరలివచ్చి మహానాడును విజయవంతం చేసిన తెలుగుదేశం పార్టీ నాయకులకు, కార్య కర్తలకు బూత్ కమిటీ సభ్యులకు,తెలుగు తమ్ముళ్లకు, మిత్రులకు శ్రేయోభిలా షులకు ప్రతి ఒక్క కార్యకర్తకు పేరుపేరునా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపిన తెలుగుదేశం పార్టీ మండల ఉపాధ్యక్షులు శీలం నరసింహ గౌడ్, మైదుకూరు మార్కెట్ యార్డు డైరెక్టర్ శీలం వనజలు.

## లింగారెడ్డి పల్లె గ్రామంలో భారీ ఎత్తున ఆత్మీయ విందు

**కలసపాడు,మేజర్‌న్యూస్ :** కలసపాడు మండలం లోని లింగారెడ్డి పల్లి గ్రామపంచాయతీ నుండి అధిక సంఖ్యలో మహానాడు బహిరంగ సభకు బయలుదేరి దిగ్విజయంగా తిరిగి వచ్చిన పార్టీ కార్యకర్తలకు లింగారెడ్డి పల్లె గ్రామస్తులు అందరికీ భారీ ఎత్తున డిన్నర్ ను ఏర్పాటు చేసినట్లు ఎగువ సగిలేరు నీటి సంఘం అధ్యక్షుడు, కొత్తపల్లి చిన్న రంగారెడ్డి మరియు వారి కుమారుడు తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు, కొత్తపల్లి స్వామి రంగారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ సాధన కారి రంతు, మరియు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు గోపవరం వెంకట్రామిరెడ్డి, పట్టాభి రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బద్వేల్ తాలూకా తెలుగుదేశం పార్టీ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ మరియు నియోజకవర్గ ఇన్చార్జి రితీష్ రెడ్డి ఆదేశాల మేరకు అన్ని గ్రామాల నుండి అధిక సంఖ్యలో మహానాడుకు తరలి వెళ్లి వారందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లింగారెడ్డి పల్లె తెలుగుదేశం పార్టీ నాయకులు, బాల వెంకట్ రెడ్డి, వెంకటయ్య, మస్తాన్, రమణయ్య, నల్గొండ పల్లి వెంకట్ రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, ముదిరెడ్డిపల్లి , రామాంజనేయ రెడ్డి, భద్రయ్య, హృదయ పేట తెలుగుదేశం కార్యకర్తలు విజయ భాస్కర్, బాలరాజు, బాలుడు, వెంగయ్య, బాబు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కు ఘన సన్మానం



**వేంపల్ల, మేజర్‌న్యూస్:** స్థానిక పట్టణ వైయస్సార్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్‌గా విధులు నిర్వహిస్తూ నేడు పదవి విరమణ అవుతున్న డాక్టర్ చెరసాల యోగాంజనేయులు కు ఘన సన్మానం జరిగింది. ఆయన పదవి విరమణ పురస్కరించుకొని కళాశాల స్టాఫ్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్టాఫ్ క్లబ్ అధ్యక్షుడు బాలకొండ గంగాధర్ అధ్యక్షత వహించగా కార్యదర్శి డాక్టర్ సుధాకర్, పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ డాక్టర్ బాల నారాయణ, ఐక్యూఎస్సీ కోఆర్డినేటర్ డాక్టర్ సతీష్, వైస్ ప్రిన్సిపాల్ నాగేంద్ర , ఎన్ఎస్‌ఎస్ ప్రోగ్రామ్ అధికారులు డాక్టర్ ఓబుల్ రెడ్డి ,డాక్టర్ మల్లేశ్వరమ్మ , ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ నాగలక్ష్మి దేవి, పి ఎల్ పి కోఆర్డినేటర్ డాక్టర్ రామకృష్ణ, బోటనీ హెచ్ఓడి శ్రీకాంత్ రెడ్డి, లైబ్రేరియన్ మాధవరావు, లెస్మెంట్ ఆఫీసర్ అరవింద్, కిరణ్ మై తదితరులు ముఖ్యవక్తులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మొదటగా బాలకొండ గంగాధర్ మాట్లాడుతూ గత మూడు దశాబ్దాలుగా ప్రిన్సిపాల్ యోగాంజనేయులు ఎలాంటి రిమార్కు లేకుండా కొనసాగారని ఇది ఎంతో మందికి ఆదర్శ దాయకమని కొనియాడారు. కార్యదర్శి సుధాకర్ మాట్లాడుతూ ప్రిన్సిపాల్ గా సక్రమంగా విధులు నిర్వహించడంతో పాటు అధ్యాపక మరియు అధ్యాపకేతర బృందానికి ఎంతో సన్నిహితంగా మెలిగి కళాశాల అభివృద్ధికి దోహదపడ్డారని అన్నారు. కళాశాల పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ డాక్టర్ బాల నారాయణ మాటాడుతూ కళాశాల అభివృద్ధికి తన వంతు బాధ్యతగా ఎంతో కృషి చేశారని కొనియాడారు.

# సంత మార్కెట్ ద్వారా రూ.57 లక్షలు ఆదాయం



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** వేంపల్లె పంచాయతీకి సంబంధించి సంత మార్కెట్ కు వేసిన వేలం పాట ద్వారా రూ 57 లక్షల 5 వేలు ఆదాయం వచ్చినట్లు పులివెందుల డివిల్ పిఓ రమాదేవి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ రాచినేని శ్రీనివాసులు ఆధ్వర్యంలో పంచాయతీ సంత మార్కెట్ కు వేలం పాట నిర్వహించారు. వేలం పాటకు మధుశ్రీ దేవి, వెంకట రమణారెడ్డి, ఈశ్వరరెడ్డి అనే ముగ్గురు వ్యక్తులు వేలం పాటలకు డిడిలు తీశారు. అయితే డిడి తీసిన మధుశ్రీ దేవి అనే మహిళ వేలం పాటకు హజరు కాకుండా ఆమె భర్త వేలం పాటకు హజరు కాగా పాట దారులు వ్యతిరేకించడంతో మధుశ్రీ దేవికి చెందిన భర్తను వేలం పాటను పడేందుకు వీలు లేదని డిడిని రద్దు చేయాలని సర్పంచ్ రాచినేని శ్రీనివాసులు చెప్పారు. దీంతో కొద్దిసేపు గందరగోళం నెలకొంది. అనంతరం అందరిని బయటికి పంపించి డిడిలు తీసిన ఇద్దరు వ్యక్తులు మధ్య వేలం పాట నిర్వహించారు. దీంతో పోటాపోటీగా వేలం పాట కొనసాగింది. గత ఎడాదిలో 10 నెలలకు గాను రూ 40.30 లక్షలు పంచాయతీకి ఆదాయం రాగా ఈ ఏడాది రూ 57.05 లక్షల రాగా దాదాపు రూ 17 లక్షలు అదనంగా ఆదాయం పెరిగింది. ఈ వేలం పాటలో మల్లూరు వెంకట రమణారెడ్డి సంత మార్కెట్ వేలం పాటను దక్కించుకున్నారు.పంచాయతీకి చెందిన షాపింగ్ గదులకు చెందిన వేలం పాటను అధికారులు వాయిదా వేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాచినేని శ్రీనివాసులు, ఇఓపిఆర్డీ గురునాథ్ సింగ్, పంచాయతీ కార్యదర్శి రామసుబ్బారెడ్డి, జూనియర్ అసిస్టెంట్ హరికృష్ణ, పంచాయతీ సిబ్బంది, వేలం పాటదారులు పాల్గొన్నారు.

# నేడు మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** స్థానిక మున్సిపల్ కార్యాలయం లోని మున్సిపల్ కౌన్సిల్ సమావేశ భవవంలో శనివారం కౌన్సిల్ సమావేశం తన అధ్యక్షతన నిర్వహిస్తున్నామని మున్సిపల్ ఛైర్మన్ భీమునిపల్లె లక్ష్మీదేవి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశంలో అజెండా లో పేర్కొన్న అంశాలపై ప్రధానంగా చర్చ జరుగుతుందని వివరించారు. కావున కౌన్సిలర్లు, కో ఆప్షన్ మెంబర్లు, సంబంధిత అధికారులు పాల్గొనాలని సూచించారు.

# శ్రీకృష్ణదేవరాయల జయంతిని అధికారికంగా నిర్వహించాలి

### టిడిపి రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి హరిప్రసాద్



**కడప రూరల్, మేజర్‌న్యూస్:** విజయనగర సామ్రాజ్య చక్రవర్తి శ్రీకృష్ణదేవరాయల జయంతిని అధికారికంగా నిర్వహించాలని ముఖ్యమంత్రి చంద్రబాబుకు విన్నవించామని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బాలిశెట్టి హరిప్రసాద్ పేర్కొన్నారు. హరి టవర్స్ లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ శ్రీకృష్ణదేవరాయల విగ్రహం ఏర్పాటుకు ముఖ్యమంత్రి చంద్రబాబు అంగీకరించడం అభినందనీయం అన్నారు. 100 అడుగుల విగ్రహం ఏర్పాటుకు త్వరితగతిన పనులు చేపట్టాలని విన్నవించామని చెప్పారు. ఈ సమావేశంలో జిల్లా బలిజ సంక్షేమ సంఘం అధ్యక్షులు గోపిశెట్టి నాగరాజు, గంధం ప్రసాద్, బండి బాబు, కృష్ణమూర్తి, ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు..

# యోగ సాధనతో సంపూర్ణ ఆరోగ్యం

### ప్రసిద్ధ ఒంటిమిట్ట దేవాలయ ప్రాంగణంలో యోగాభ్యాసం 676 మంది తో యోగాసనాలు



**కడప ప్రతినిధి - మేజర్‌న్యూస్:** యోగ సాధనతో సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని డిఆర్ఓ విశ్వేశ్వర నాయుడు అన్నారు. శుక్రవారం యోగాంధ్ర 2025లో భాగంగా, “ఒకే భూమి, ఒకే ఆరోగ్యం” అనే నినాదంతో జిల్లాలోని ప్రముఖ పర్యాటక ప్రదేశమైన ఒంటిమిట్ట దేవాలయ ప్రాంగణంలోని దక్షిణ ద్వారము ఉద్యానవనం లో యోగాభ్యాసం పై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ విశ్వేశ్వర నాయుడు మాట్లాడుతూ ఆధునిక జీవన శైలితో ప్రస్తుతం ప్రజలు అనేక మానసిక, శారీరక రుగ్మతలకు గురవుతున్నారన్నారు. యోగ, ధ్యానం సాధన చేయడం ద్వారా వీటిని దూరం చేయొచ్చన్నారు. వచ్చే నెల 21వ తేదీ వరకు యోగపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. జూన్ 21వ తేదీన ప్రపంచ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని.. కేంద్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతతో నిర్వహిస్తున్న మాసోత్సవాల్లో భాగంగా.. రాష్ట్ర ప్రభుత్వం యోగాంధ్ర -2025 కార్యక్రమాన్ని అత్యంత ప్రాధాన్యతతో నిర్వహిస్తోందన్నారు.రోజూ ఒక గంట సాధన చేయడం వల్ల ఆరోగ్యానికి ఎంతో మేలు కలుగుతుందన్నారు. ఉదయం 6 గంటల నుంచి 8 గంటల వరకు నిర్వహించిన ఈ శిక్షణలో 676 మంది వరకు పాల్గొని సాధన చేశారు. అక్కడే ఏర్పాటు చేసిన యోగాంధ్ర క్యాంపియన్ ఫోటో ఆర్చ్ వద్ద ఉత్సాహంగా పలువురు సెల్ఫీలు దిగారు. ఈ కార్యక్రమంలో కడప ఆర్డీవో జాన్ ఇర్విన్, జెడ్పి సీఈవో ఓబులమ్మ, డిపిఓ రాజ్యలక్ష్మి, డిఎం అండ్ హెచ్ ఓ నాగరాజు, దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ మల్లికార్జున ప్రసాద్, డిఎస్‌డిఓ జనార్ధన రెడ్డి, ఆయుష్ ఇన్స్పెక్టర్ మురళి బాబు, జిల్లా పర్యాటక ఇన్చార్జి అధికారి సురేష్‌కుమార్, డీవీఎం మల్లికార్జున గౌడ్, మండల అధికారులు, పర్యాటక అధికారులు,యోగ శిక్షకులు తదితరులు పాల్గొన్నారు.